VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628134, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 4 సంచిక: 317, పేజీలు - 08

బుధవారం, ఏప్రిల్ 9, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# తెలంగాణ బీజేపి అధ్యక్షుడికి తీవ్రపోటి

## - ఆశావాహుల జాబితాలో హేమాహేమీలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మేమే అధికారంలోకి వస్తాము ఇది బీజేపీ అగ్రనాయకులే కాదు ద్వితీయ స్థాయి నాయకులలోనూ వినిపిస్తున్న మాట. జాతీయ నాయకత్వం కూడా తెలంగాణా రాష్ట్రంలో అధికార పార్టీకి తమ పార్టీనే ప్రత్యామ్నాయం కావాలని, ఆ దిశగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపిక చెయ్యాలని భావించి, ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నా, ఇంకా వెల్లడి చేయకపోవటంతో ఆశావహుల జాబితా పెరిగిపోతుంది.

**- బీజేపీ తెలంగాణా కొత్త అధ్యక్షుడి ప్రకటన కోసం భేటీ**

ఇప్పటికే పలుమార్లు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరికి అవకాశం ఇవ్వాలి అన్న దానిపై బీజేపీ అధినాయకత్వం వడపోత కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్టానికి చెందిన ఎనిమిది మంది ఎంపీలు, ఎమ్మెల్యేలతో గత నెలలో డిల్లీలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో, అలాగే జాతీయ హోంశాఖ మంత్రి అమిత్ షా తో కూడా భేటీ అయ్యారు. దీనికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారని, ప్రకటన చేస్తారని బీజేపీ క్యాడర్ భావించింది.

**- బీసీ సామాజిక వర్గానికి అధ్యక్ష బాధ్యతలు ఇచ్చే ఆలోచన**

బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికే ఈ సారి అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలి అని బలంగా వినిపిస్తున్న క్రమంలో తెర మీదకు రోజుకో కొత్త పేర్లు వస్తున్న పరిస్థితి ఉంది. బీసీలకు అవకాశం ఇవ్వాలని భావిస్తున్న క్రమంలో ఆశావహుల జాబితా పెరిగిపోతుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో అభ్యర్థులను బరిలో పోటీ నిలిపి, అన్ని స్థానాలను గెలుచుకోవాలనే ఆలోచనలో ఉంది.

**- బీసీ నినాదంతో అన్ని పార్టీలు**

ఇదే సమయంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలమైంది కాబట్టి తెలంగాణాలో బీజేపీని ప్రజలకు ప్రత్యామ్నాయంగా చూపించాలని భావిస్తుంది. ఇక తెలంగాణలో బీసీ నినాదంతో ముందుకు వెళ్లాలి బీసీలను తమవైపే తిప్పుకోవాలి అని అన్ని పార్టీల వాళ్ళు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బీసీ సామాజిక వర్గం నుంచి పీసిసిగా మహేష్ గౌడ్ కి అవకాశం కల్పించింది.

**- బీజేపీ బీసీ రథ సారథి ఎంపిక వెనుక**

ఎన్నికల హామీలో బాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాట కల్పిస్తామని చెబుతుంది . మరి కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టాలి అంటే బీజేపీ రథ సారధిగా బీసీకి అవకాశం ఇచ్చి బీసీ ఓటు బ్యాంకును తమ ఖాతాలో వేసుకోవాలని బీజేపీ భావిస్తోంది. ఈ క్రమంలోనే ప్రస్తుత ఎంపీ ఈటెల రాజేందర్ కు అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్టుగా తెలుస్తుంది.

2లో..

# గవర్నర్‌కు వీటో అధికారాల్లేవ్

## - తేల్చేసిన సుప్రీంకోర్టు తీర్పు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. ఓ రాష్ట్ర శాసనసభ పంపించిన బిల్లులను ఆమోదించకుండా పక్కన పెట్టే అధికారం గవర్నర్‌కు లేదని తేల్చి చెప్పింది. అలాంటి వీటో అధికారాలు గవర్నర్‌కు ఉండబోవని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌తో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఈ మేరకు ఈ తీర్పు ఇచ్చింది. తమిళనాడు అసెంబ్లీ తీర్మానించి రాజ్‌భవన్‌కు పంపించిన 10 బిల్లులకు సంబంధించి గవర్నర్ ఆర్ ఎన్ రవి తీసుకున్న నిర్ణయాలు చట్టవిరుద్ధమని ప్రకటించింది. సాధారణంగా ఓ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ తన అంగీకారాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆ బిల్లులు ఉంటేనే గానీ వాటిని పునఃపరిశీలనకు పంపించే అవకాశం దాదాపుగా ఉండదు. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన అనేక బిల్లులకు గవర్నర్ ఆర్ ఎన్ రవి ఉద్దేశపూరకంగా అడ్డుకున్నారనేది ప్రభుత్వం వాదన. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీన్ని కోర్టు విచారణకు స్వీకించింది. తమిళనాడు ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వొకేట్లు అభిషేక్ మను సింఘ్వి, ముకుల్ రోహత్గి, రాకేష్ ద్వివేది, పీ విల్సన్ తమ వాదనలను వినిపించారు. తమిళనాడు గవర్నర్ తరపున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి వాదించారు. విచారణ సందర్భంగా జస్టిస్ పార్దీవాలా బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. బిల్లులను ఆమోదించడంలో గవర్నర్ అలసత్వం వహించారనేది ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ తన విధులను నిర్వర్తించడానికి స్పష్టంగా

2లో..

# తెలంగాణలో నెగిటివ్ పాలిటిక్స్

- తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ, బీఆర్ఎస్ లు మాత్రమే 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నాయి
- అందుకే బీఆర్ఎస్ సిల్వర్ జుబ్లీ వేడుకలు నిర్వహించుకుంటున్నామని వెల్లడి
- ధరలు పెంచడమే బీజేపీ అచ్చేదిన్ - డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ నిర్ణయాల ప్రభావం తెలంగాణపై ఉంటుంది
- ఇప్పటికే రేవంత్ రెడ్డి హయాంలో వృద్ధి రేటు పడిపోయిందని వ్యాఖ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన కామెంట్లు చేశారు. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలో జరిగిన మరో భారీ భూ కుంభకోణాన్ని బయటపెట్టనున్నట్టు కేటీఆర్ చెప్పుకొచ్చారు. వరంగల్ దగ్గర ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ గురించి, హెచ్‌సీయూ భూముల గురించి, ప్రస్తుత రాష్ట్ర రాజకీయాల గురించి మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికా ఆర్థిక విధానాల వల్ల దేశంలో నష్టం వాటిల్లిందని, దీనిపై మోదీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఇదే క్రమంలో రాష్ట్రంలో నెగిటివ్ రాజకీయాలు నడుస్తున్నాయని, ప్రతిపక్షాలపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఇది బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో అతిపెద్ద సభ అవుతుందని చెప్పుకొచ్చారు. ఈసారి డిజిటల్ మెంబర్‌షిప్ ప్రవేశపెడుతున్నామని, అన్ని జిల్లాల కార్యాలయాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ జూబ్లీ సందర్భంగా జిల్లాల్లో నెలకో కార్యక్రమం నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు. అమెరికా తీసుకుంటున్న కొన్ని నిర్ణయాల వల్ల స్టాక్ మార్కెట్‌లో చాలా నష్టం వాటిల్లిందని కేటీఆర్ అన్నారు. అమెరికా దుందుడుకు నిర్ణయాల వల్ల స్టాక్ మార్కెట్లో

2లో..

# జీరో పావర్టీ-పీ4' కార్యక్రమానికి సొసైటీ ఏర్పాటు

## - సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన 'జీరో పావర్టీ-పీ4' కార్యక్రమాన్ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి 'రాష్ట్రస్థాయిలో సొసైటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సీఎం చైర్ పర్సన్‌గా, డిప్యూటీ సీఎం వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. అలాగే సీఈవో, డైరెక్టర్లతో పాటు వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, సాంకేతిక బృందం, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్లు ఏర్పాటు చేయనున్నారు. పీ4 కార్యక్రమం జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి చైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డు స్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు చైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఉండనున్నారు. రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటు, పీ4 పురోగతిపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రతి జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సీఎం సూచించారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు, ఇంకెంత సాయం బంగారు కుటుంబాలకు అవసరం అవుతుందన్న విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పారదర్శకంగా ఉంటుందని, పీ4పై విశ్వాసం మరింత పెరుగుతుందని సీఎం అధికారులకు సూచించారు. ఆగస్టు 15వ తేదీ నాటికి 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా 'మార్గదర్శి - బంగారు కుటుంబాల' నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు సీఎంకు వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పీ4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పీ4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో ఆన్లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పీ4 ప్లాట్ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్టు నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికల్లా పీ4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు.

# ఊడిగం చేస్తే ఉద్యోగాలు ఊడతాయ్

## - వైఎస్ జగన్ వార్నింగ్

- రాప్తాడు నియోజకవర్గ పర్యటనలో జగన్ తీవ్ర వ్యాఖ్యలు
- పోలీసుల యూనిఫామ్ ఊడదీసి ఉద్యోగాలు లేకుండా చేస్తామని వార్నింగ్
- చంద్రబాబు నియంతలా వ్యవహరిస్తున్నారని మండిపాటు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం రాప్తాడులో పర్యటించారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామంలో వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని వైఎస్ జగన్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, బిహార్ కంటే పరిస్థితులు దిగజారాయని మండిపడ్డారు ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్న వైఎస్ జగన్ సీఎం చంద్రబాబు మెప్పుకోసం

2లో..

## అగ్నిప్రమాదం వల్ల మార్క్ శంకర్

# ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది

## - కుమారుడికి ప్రమాదంపై పవన్ భావోద్వేగం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు సింగపూర్ లో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడ్డారు. సింగపూర్ లోని ఓ స్కూల్ సమ్మర్ క్యాంప్ లో ముప్పై మంది పిల్లలు ఉన్న సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనపై హైదరాబాద్‌లోని తన నివాసంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఉదయం అరకు పర్యటనలో ఉన్న ఫోన్ వచ్చిందన్నారు. అయితే మొదట ప్రమాద తీవ్రత తనకు తెలియలేదన్నారు. తర్వాత అది తీవ్ర ప్రమాదంగా తెలిసిందన్నారు. ఓ పసిబిడ్డ కూడా ఆ ప్రమాదంలో

2లో..

## అమల్లోకి వక్ఫ్ సవరణ చట్టం

**- గెజిట్ విడుదల చేసిన కేంద్రం**




2లో..

## ప్రపంచానికి మరో మహమ్మారి

# ముప్పు పొంచి ఉంది

**- ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్**




2లో..

## ఏఐతో కాదు.. అనుముల ఇంటెలిజెన్స్‌తోనే ప్రమాదం

- రాష్ట్రంలో అనుముల ఇంటెలిజెన్స్ విధ్వంసం సృష్టిస్తోందన్న కవిత
- కాంగ్రెస్ నేతల్లా మేం ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమన్న కవిత
- ఢిల్లీలో దీక్ష చేస్తే కేంద్రానికి అర్థమయ్యే భాషలో మాట్లాడాలని వ్యాఖ్య

2లో..



## దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల దోషులకు

# ఉరిశిక్ష ఖరారు

## - వారి అప్పీళ్లు తిరస్కరించిన హైకోర్టు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ దేశవ్యాప్తంగా సంచలనం రేపిన దిల్ సుఖ్ నగర్ బ్లాస్ట్ కేసులో హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను హైకోర్టు సమర్థించింది. ఉరిశిక్షను రద్దు చేయాలంటూ ఐదుగురు దోషులు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. నగరంలో విషాదాన్ని నింపిన ఈ జంట పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ పరారీలో ఉండగా, మిగిలిన ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష ఖరారు చేసింది. 2013 ఫిబ్రవరి 21 న జరిగిన దిల్ సుఖ్ నగర్ జంట బాంబ్ పేలుళ్లు జరిగాయి. ఇండియన్ ముజాహిద్దీన్ సంస్థ చర్యగా గుర్తించింది ఎన్ఐఏ కోర్టు. ఈ జంట పేలుళ్లో లో 17 మంది మృతి

2లో..

## కేటీఆర్ జైలుకు వెళ్లకుండా

# కాపాడుతోంది రేవంతే

- ఎంపీలతో వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయించారన్న కేంద్ర సహాయ మంత్రి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కోసం కేటీఆర్ పోటీలో నిలపలేదని విమర్శ

2లో..



# పది నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్

- స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకొచ్చిన తెలంగాణ ప్రభుత్వం
- ఏప్రిల్ 10వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్
- ప్రయోగాత్మకంగా 22 ఆఫీసుల్లో అమలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రిజిస్ట్రేషన్‌లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తోంది. ఇప్పటికే ఈ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అమలు అయిన ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయనున్నారు. 10వ తేదీ నుంచి 22 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కొత్త విధానం తీసుకొస్తారు. తెలంగాణవ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించేందు లేటెస్ట్ టెక్నాలజీ విరివిగా వాడుకోవడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్‌లను అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇప్పటికే ఆ వ్యవస్థపై అనేక ఆరోపణలు ఉన్నందున వాటిని తొలగించి ప్రజలకు పారదర్శక సేవలు అందేందుకు ఆ విధానం తీసుకొస్తోంది.

2లో..

# తెలంగాణ బీజేపి అధ్యక్షుడికి తీవ్రపోటి

### - బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు పార్టీలో జోష్

ఇక బీజేపీ తెలంగాణా రథసారధిగా బండి సంజయ్ పని చేసిన సమయంలో పార్టీ దూకుడు చూపించింది. బండి సంజయ్ ను మార్చకుండా ఉంటే తెలంగాణా రాష్ట్రంలో బీఆర్ఎస్ కు అప్పుడు ప్రత్యామ్నాయంగా బీజేపీనే కనిపించి ఉండేది అన్నది తెలంగాణా రాష్ట్రంలో అందరూ ప్రధానంగా చర్చించిన అంశం. బండి సంజయ్ ను మార్చటమే పార్టీకి చేటు చేసిందని భావించిన వారు కూడా లేకపోలేదు.

### - పోటీలో బండి సంజయ్, ఈటల రాజేందర్

బండి సంజయ్ ను మార్చటం వల్లే అనూహ్యంగా కాంగ్రెస్ పేరు తెరమీదకు వచ్చిందని, ఫలితంగా తెలంగాణా రాష్ట్రంలో బీజేపీ అధికారం పోగొట్టుకుందని భావించిన వారు కూడా లేకపోలేదు. ఇక ప్రస్తుతం కూడా బండి సంజయ్ కు అవకాశం ఇస్తే మళ్ళీ బీజేపీ దూకుడు చూపించే అవకాశం ఉంటుందని అంటున్నారు. బండి సంజయ్ ఇప్పటికే కేంద్ర మంత్రిగా ఉన్న క్రమంలో బీసీల నుండి ఈటల రాజేందర్ కు అవకాశం ఇచ్చినా బీజేపీ బలోపేతం అవుతుందని భావిస్తున్నారు.

### - ఆశావహుల తీవ్ర ప్రయత్నాలు

ఇక బీసీల పేరే వినిపిస్తున్న క్రమంలో డీకే అరుణ,రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, పేరాల శేఖర్ ఇలా చాలా మంది సీనియర్ల పేర్లు తెరమీదకు వస్తున్నాయి. ఎవరికి వారు తమకు అవకాశం కావాలని కోరుతున్నట్టు సమాచారం. బీసీ సామాజిక వర్గాలవారిగా అవకాశం వస్తే ప్రభుత్వాన్ని ఎండగడతా అని ధర్మపురి అరవింద్ చెప్తున్నారు. ఇక ఆశావహులు అందరూ ఎవరికి వారు తాము ఏమి చెయ్యగలమో చెప్తున్నారు.

### - అధ్యక్షుడి ప్రకటన జాప్యానికి కారణం ఎమ్మెల్సీ పలితాలేనా

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎన్నికలో బీజేపీ రెండు చోట్ల విజయం సాధించడంతో బీజేపీ శ్రేణుల్లో నయాజోష్ మొదలైంది . ఇకనుండి ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీనే గెలుస్తుంది అనే నమ్మకంతో ఉన్న బీజేపీ నాయకత్వం ఆ దిశగా కీలక నిర్ణయం తీసుకోనుంది. పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని పార్టీ సంఘటన కార్యదర్శి చంద్ర శేఖర్ తివారి సూచించారు.

### - తెలంగాణా రాష్ట్ర కొత్త అధ్యక్షుడిపైన తెలంగాణా భవిష్యత్ రాజకీయం

ఇక అధ్యక్షుడి ఎంపిక విషయంలో భవిష్యత్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆచి తూచి అడుగులు వేస్తున్న బీజేపీ అధినాయకత్వం అధ్యక్షుడిగా ఎవరి పేరు ప్రకటిస్తుంది అనేది మాత్రం అందరిలో ఉత్కంఠ రేకెత్తించే అంశం. ఇక పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడుగా అధిష్టానం పట్టం కట్టే లీడర్ ను బట్టే తెలంగాణా రాష్ట్ర బీజేపీ రాజకీయ భవితవ్యం ఆధారపడి ఉందని భావిస్తున్నారు.

# గవర్నర్‌కు వీటో అధికారాల్లేవ్

కాలపరిమితి లేదని, ఎలాంటి సమయ పరిమితులు లేనప్పటికీ, తనకు అందిన బిల్లులను మోదించకపోవడం, దీనివల్ల రాష్ట్రంలో చట్టాల రూపకల్పన ప్రక్రియను ఆలస్యం చేయడానికి అంగీకరించినట్టయిందని వ్యాఖ్యానించింది.

# తెలంగాణలో నెగిటివ్ పాలిటిక్స్

లక్షల కోట్లు నష్టపోయారని చెప్పుకొచ్చారు. దీనిపై మోదీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీని ప్రభావం తెలంగాణపై కూడా పడుతుందని, ఫార్మా ఎగుమతులు తగ్గి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుందని అన్నారు. తర్వాత దెబ్బ తెలంగాణపై పడబోతోందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున ఫార్మా ఎగుమతులు ఉంటాయని గుర్తు చేసిన కేటీఆర్ వాటిపై ఎఫెక్ట్ ఉండబోతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు నెగిటివ్ రాజకీయాలు చేస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల, మూసీ పునరుజ్జీవనం, హెచ్‌సీయూ విషయంలో బాధితులే తమ వద్దకు వచ్చారని చెప్పారు. ప్రతిపక్షాలపై ఏఐ వీడియోల పేరుతో కేసులు పెడుతున్నారని అన్నారు. నెహ్రూ జూలాజికల్ పార్క్ నివేదికలోనే అక్కడ జింకలు, నెమళు ఉన్నాయని తేలిందని కేటీఆర్ గుర్తు చేశారు. జంతువులకు హాని చేసిన వారిపై కచ్చితంగా కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. రెండు జాతీయ పార్టీల అధినేతలు ఢిల్లీ పెద్దల చెప్పులు మోస్తారని కేటీఆర్ విమర్శించారు. “ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మోస్తే.. ఇంకొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తారు” అని ఆయన ఎద్దేవా చేశారు.

బహిరంగ సభకు అనుమతి ఇవ్వకపోతే కోర్టుకు వెళతామని ఆయన స్పష్టం చేశారు. హెచ్‌సీయూ విషయంలో ప్రభుత్వం కోర్టులను కూడా తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. సంజయ్ దత్, సల్మాన్ ఖాన్, సైఫ్ ఆలీ ఖాన్ లాంటి వాళ్లు జింకలను చంపితే జైలుకు వెళ్లారని, మరి ఇక్కడ జింకలను చంపిన వారిపై కేసులు పెట్టలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో జరుగుతున్న మరో భారీ భూ కుంభకోణాన్ని ఒకటి రెండు రోజుల్లో బయటపెడతానని కేటీఆర్ బాంబు పేల్చారు. హెచ్‌సీయూలో 400 ఎకరాలు మాత్రమే కాదని, దాని వెనుక వేల ఎకరాల భూముల వ్యవహారం ఉందని ఆరోపించారు. ఈ కుంభకోణంలో ఒక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారని, అన్ని వివరాలు ప్రజలకు తెలియజేస్తానని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీజేపీలకు రేవంత్ రెడ్డి ఉమ్మడి ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డిని బండి సంజయ్ కాపాడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

# ఊడిగం చేస్తే ఉద్యోగాలు ఊడతాయ్

కొందరు పోలీసులు పని చేస్తున్నారని ఆరోపించారు. తమ టోపీలపై ఉన్న సింహాలకు సెల్యూట్ చేయకుండా చంద్రబాబుకు సెల్యూట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఎల్లకాలం చంద్రబాబే అధికారంలో ఉండరన్న జగన్ తాము అధికారంలోకి వస్తే తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. చంద్రబాబుకు ఊడిగం చేసేవారిని యూనిఫామ్ తీయించి చట్టం ముందు నిలబెడతామని వార్నింగ్ ఇచ్చారు.

లింగమయ్య కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని జగన్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారిపోయాయని రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో టీడీపీకి భంగపాటు కలిగిందని 50 చోట్ల ఎన్నికలు జరిగితే 39 స్థానాల్లో వైసీపీ గెలుపొందిందని చెప్పారు. టీడీపీకి బలం లేకపోయినా ఎన్నికల్లో నిలుస్తోందని విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. సీఎంగా ఉన్నాననే అహంకారంతో చంద్రబాబు ఉన్నారని నియంతలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై కుట్రపూరితంగా కేసులు పెట్టి వేధించారని జగన్ మండిపడ్డారు. పోసాని కృష్ణమురళిపై 18 అక్రమ కేసులు బనాయించి వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందిగం సురేశ్ పై తప్పుడు కేసులు పెట్టి 145 రోజులు జైల్లో ఉంచారని అన్నారు. ఇవన్నీ ప్రభుత్వం, పోలీసులు కలిసి చేస్తున్న నేరాలేనని చెప్పారు.

# అమల్లోకి వక్ఫ్ సవరణ చట్టం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వక్ఫ్ సవరణ చట్టం–2025 అమల్లోకి వచ్చింది. ఈ చట్టానికి సంబంధించిన బిల్లు ఇటీవల పార్లమెంటు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. దీనిని అమల్లోకి తీసుకువస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు నోటిఫికేషన్ జారీ చేసింది. పార్లమెంటు ఉభయ సభల నుంచి ఆమోదం పొందిన ఈ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ సవరణ బిల్లు చట్టంగా మారింది.

ఈ చట్టాన్ని మంగళవారం నుంచి అమల్లోకి తీసుకువస్తున్నట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా తెలియజేసింది. మరోవైపు, ఈ వక్ఫ్ చట్టంపై కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనికి సంబంధించి మొత్తం 15 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు ఈ నెల 16న విచారణ చేపట్టనుంది. కేంద్ర ప్రభుత్వం కూడా కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. తమ అభిప్రాయాలు తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దని సుప్రీంకోర్టును కోరింది.

# అగ్నిప్రమాదం వల్ల మార్క్ శంకర్ ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది

చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### - మార్క్ శంకర్ కాళ్లు, చేతులకు గాయాలు

మార్క్ శంకర్ కాళ్లు, చేతులకు కాలిన గాయాలు అయినట్లుగా తెలిసిందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి ఏం జరిగిందో తెలుసుకున్నారని పవన్ తెలిపారు. మార్క్ శంకర్ ఆరోగ్యంపై ఆరా తీసిన చంద్రబాబు, లోకష్. జగన్ లకు పవన్ ధన్యవాదాలు తెలిపారు. మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిపైఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని.. పొగ ఊపిరి తిత్తుల్లోకి చేరిందని పవన్ తెలిపారు. దీర్ఘకాలంలో ఈ కారణంగా సమస్యలు వస్తాయని వైద్యులు అంచనా వేసినట్లుగా తెలిపారు. పవన్ కుమారుడు మార్క్ శంకర్‌ను చూసేందుకు చిరంజీవి దంపతులతో సహా పవన్ కల్యాణ్ ప్రత్యేక విమానంలో సింగపూర్ వెళ్లనున్నారు.

### - అకీరా పుట్టిన రోజునే ఇలా జరగడం బాధాకరమన్న పవన్

పెద్దకుమారుడు అకీరా నందన్ పుట్టిన రోజునే రెండో కుమారుడికి ఇలా జరగడం బాధ కలిగిస్తోందని పవన్ అన్నారు. ఇప్పుడు మార్క్ శంకర్ బ్రాంకో స్కోప్ చేస్తున్నారని పవన్ తెలిపారు. సింగపూర్ లో చదువుకుంటున్న పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ కు ఉదయం చిన్నపాటి ప్రమాదం జరిగిందని పవన్ కు సమాచారం వచ్చింది. స్కూల్ లో అగ్నిప్రమాదం జరగడంతో పొగ ఊపిరి తిత్తుల్లోకి వెళ్లిందని పవన్ కు సమాచారం ఇచ్చారు. అరకు పర్యటన పూర్తయిన తర్వాత పవన్ సింగపూర్ వెళ్లాలనుకున్నారు.

### - మొదట ప్రమాద తీవ్రత తక్కువే అనుకున్న పవన్

పర్యటన రద్దు చేసుకుని వెళ్లాలని పలువురు సూచించినప్పటికీ పవన్ కొన్ని గ్రామాలకు వస్తానని మాటిచ్చానని ఆ పర్యటన పూర్తి చేసుకునే వెళ్తానని పవన్ కల్యాణ్ చెప్పినట్లుగా తెలుస్తోంది. పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజ్‌నోవాతో పాటు పిల్లలు సింగపూర్ లోనే ఉంటున్నారు. అన్నా లెజ్‌నోవా కూడా అక్కడ చదువుకుంటున్నారు. అలాగే పిల్లల్ని కూడా అక్కడే చదివిస్తున్నారు. పవన్ కల్యాణ్ పిల్లలను మీడియాకు దూరంగా ఉంచుతున్నారు. చిన్న పిల్లలు కావడంతో వారి ప్రైవసీ కోసమే సింగపూర్ లో చదివిస్తున్నట్లుగా తెలుస్తోంది.

### - సింగపూర్ లో ఎలాంటి సాయం కావాలన్న ఏర్పాటు చేస్తానన్న మోదీ

ప్రధాని మోదీ పవన్ కల్యాణ్ కు ఫోన్ చేశారు. సింగపూర్ లో మార్క్ శంకర్ వైద్యం కోసం ఎలాంటి సాయం కావాలన్నా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. తన కుమారుడి ఆరోగ్యంపై ఆరా తీసిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి లోకేశ్, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాజీ సీఎం జగన్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు సినీ ప్రముఖులు, జనసేన కార్యకర్తలకు ఆయన పేరుపేరున థ్యాంక్స్ చెప్పారు.

# ప్రపంచానికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉంది

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రపంచానికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ హెచ్చరించారు. మరో మహమ్మారి అనివార్యమని ఆయన స్పష్టం చేశారు. అయితే అది ఎప్పుడనేది కచ్చితంగా చెప్పలేమని తెలిపారు. డబ్ల్యూహెచ్ఓ పాండెమిక్ అగ్రిమెంట్‌పై జెనీవాలో నిర్వహించిన 13వ పునఃప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కరోనా వల్ల ప్రపంచం ఎదుర్కొన్న పర్యవసనాలను గుర్తు చేశారు. పరిస్థితులు పూర్తిగా చక్కబడే వరకు మరో మహమ్మారి ఆగదని, అది ఎప్పుడైనా సంభవించవచ్చని హెచ్చరించారు. అందుకు ఇరవై ఏళ్లు పట్టవచ్చు లేదా రేపే సంభవించవచ్చని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ మరో మహమ్మారికి సిద్ధంగా ఉండాలని సూచించారు. కరోనా సృష్టించిన విలయాన్ని మనమందరం చూశామని, ఈ మహమ్మారి కారణంగా అధికారికంగా 70 లక్షల మంది చనిపోయారని చెప్పినప్పటికీ, ఆ సంఖ్య 2 కోట్లు దాటి ఉంటుందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆర్థిక నష్టాన్ని చవిచూసిందని ఆయన పేర్కొన్నారు.

# ఏఐతో కాదు.. అనుముల ఇంటెలిజెన్స్‌తోనే ప్రమాదం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో ప్రమాదమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారని, వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్ (ఏఐ)తోనే ప్రమాదమని బీఆర్ఎస్ శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటు కోసం కవిత మంగళవారం ఇందిరాపార్కు వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని ఎద్దేవా చేశారు. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని మండిపడ్డారు. వారు పక్కకు తప్పుకుంటేనే రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్ పని అని విమర్శించారు.బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో కులగణన జరిగిందని, ఆ వివరాలు కూడా బహిర్గతం చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల్లా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధిక దీక్ష చేస్తామని ఆమె అన్నారు. బిల్లులను ఆమోదించి నాలుగు వారాలవుతోందని, ప్రస్తుతం వాటి పరిస్థితి ఏమిటో చెప్పాలని కవిత నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళతామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు ఆ పనిచేయలేదని విమర్శించారు. బీజేపీతో రేవంత్ రెడ్డికి స్నేహం ఉందని, అందుకే అఖిలపక్షాన్ని తీసుకువెళ్లడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ దీక్షలో తెలుగులో మాట్లాడారని, కానీ అక్కడ దీక్ష చేస్తే కేంద్రానికి అర్థమయ్యే భాషలో మాట్లాడాలని వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 11న పూలే విగ్రహంపై ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

# కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతోంది రేవంతే

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) డీలిమిటేషన్ పై హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలుసుకునేందుకు పథకం రచించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కేటీఆర్ జైలుకు వెళ్లకుండా రక్షించేది రేవంత్ రెడ్డేనని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చెన్నైలో జరిగిన సమావేశానికి వీరిద్దరు హాజరయ్యారని గుర్తు చేశారు. త్వరలో మరోసారి సమావేశమయ్యేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. వీరిద్దరు కలిసి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో ఓటు వేయించారని బండి సంజయ్ ఆరోపించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇద్దరు కలిసి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని కాపాడేందుకు కేటీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థిని పోటీలో నిలపలేదని అన్నారు. వరుస ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఏకమై బీజేపీని దెబ్బతీసేందుకు మళ్లీ కుట్ర చేస్తున్నారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములపై సీబీఐ విచారణకు సిద్ధమా అని సవాల్ చేశారు.

# పరమ భక్తుడు నరసింహులు

**యాదాద్రి** ఒక భక్తుడు ప్రతినెలా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి విరాళం ఇస్తున్నాడు. మునుగోడు నర్సింహులు పటాన్ చెరువు వాస్తవ్యులు. తన తండ్రి దగ్గర నుండి నేటి వరకు తాము సంపాదించిన దాంట్లో స్వామివారికి కొంత భాగం ఇవ్వాలని మా నాన్నగారు నిర్ణయం తీసుకున్నారు కాబట్టి నేను నా తర్వాత నా కొడుకు కూడా మాకు వచ్చిన దాంట్లో నుండి ప్రతినెల స్వామివారికి విరాళంగా ఇస్తామని మా కులదైవమైన లక్ష్మీనరసింహుడికి గత నెలలో 50 వేల రూపాయలు ఈ నెలలో పదివేల రూపాయలు విరాళంగా ఇచ్చామని తెలిపారు దాత మునుగోడు నరసింహులు.

# దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల దోషులకు ఉరిశిక్ష ఖరారు

చెందగా, 150 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ కేసులో యాసిన్ భత్కల్ కీలక సూత్రధారిగా గుర్తించారు. ఇప్పటికే ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ స్పెషల్ కోర్టు ఉరిశిక్ష ఖరారు చేసింది. ఏ-1 గా అసదుల్లాహ అక్తర్, ఏ–2 యాసిన్ భక్తల్, ఏ–3 తహసిన్ అక్తర్, ఏ–4 గా జియావుర్ రెహ్మాన్, ఏ5 గా ఎజాక్ షాయిక్ లను దోషులుగా తేల్చింది.

### - ఉరిశిక్ష ఖరారు చేసిన ఎన్ఐఏ కోర్టు..

దిల్‌సుఖ్ నగర్‌లో బస్టాప్ వద్ద, టిఫిన్ సెంటర్ వద్ద జరిగిన జంట పేలుళ్ల కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేసింది. అప్పట్లో టిఫిన్ బాక్స్ బాంబు పేల్చారని దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. విచారణ చేపట్టిన ఎన్ఐఏ కోర్టు వీరిని దోషులుగా గుర్తించి 2016 డిసెంబర్ 13న ఉరిశిక్ష విధించాలని తీర్పు వెలువరించింది. దోషులు హైకోర్టులో సవాల్ చేయగా వారి అప్పీళ్లపై ఇదివరకే వాదనలు ముగిశాయి. జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధలతో కూడిన బెంచ్ దాదాపు 45 రోజులపాటు సుదీర్ఘంగా విచారణ చేపట్టింది. ఎన్ఐఏ కోర్టు విధించిన మరణశిక్ష తీర్పును నేడు హైకోర్టు సమర్థించింది. దోషులు చేసుకున్న అప్పీళ్లను హైకోర్టు కొట్టివేసింది.

### - ఎన్ఐఏ కోర్టు తీర్పు సమర్థించిన హైకోర్టు..

ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష ఖరారు చేసిన నిందితుల్లో యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అసదుల్లా అక్తర్ అలియాస్ హద్ది, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. ఉరిశిక్ష వేయడానికి ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. అయితే తమకు విధించిన ఉరిశిక్షను రద్దు చేయాలని ఐదుగురు నిందితులు దాఖలు చేసుకున్న అప్పీళ్లను తిరస్కరించింది. 2013 ఫిబ్రవరి 21న సాయంత్రం మొదట స్వాతి టిఫిన్స్ వద్ద బాంబు పేలింది. ఏం జరిగిందోనని జనాలు అర్థం చేసుకునేలోపే బస్టాప్ వద్ద బస్ షెల్టర్ వద్ద మరో బాంబు పేలడం అప్పట్లో సంచలనమే. ఆ పేలుళ్లలో గాయపడి అక్కడికక్కడే చనిపోయిన వారు కొందరు, హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరికొందరు చనిపోయారు. కొందరు ఇప్పటికీ మంచానికి పరిమితమై సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఉద్యోగం చేసే వ్యక్తి చనిపోతే, మంచాన పడితే ఆ కుటుంబం బాధ వర్ణనాతీతం. దోషులకు మరణశిక్ష విధించాలని బాధితుల కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజలు సైతం ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాదులు సాయిబాబా టెంపుల్ వద్ద బాంబు పెట్టాలనుకున్నారు. కానీ వీలుకాకపోవడంతో రద్దీగా ఉన్న టిఫిన్ సెంటర్ వద్ద ఒకటి, బస్ షెల్టర్ లో మరో బాంబును అమర్చి పేల్చడంతో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

# పది నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్

ఈ మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ మేరకు ఈ కీలక ప్రకటన చేశారు. ఇప్పటి వరకు సబ్–రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో చాలా సమయం వృథా అవుతూ వస్తోంది. ముందుగా దీన్ని తగ్గించేందుకు ప్రభుత్వం స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి తీసుకువస్తోంది. దీని వల్ల గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్న ఉన్నాయి. ముందుగా కేవలం 22 ఆఫీసుల్లో మాత్రమే ఈ విధానం ప్రవేశపెట్టనున్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి అమలులోకి రానున్నట్టు ప్రకటించారు.

### - స్లాట్‌బుకింగ్ అమల్లోకి వచ్చే సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లు

- హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి
- సంగారెడ్డి జిల్లా సదాశివపేట
- మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్
- రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్ పెద్దపల్లి జిల్లా రామగుండం
- ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం (ఆర్.ఓ),
- మేడ్చల్ (ఆర్.ఓ), మహబూబ్ నగర్(ఆర్.ఓ), జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఒకేరోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం వస్తుంటాయి. దీని వల్లే ఎక్కువ సమయం వృథా అవుతుంది. దీన్ని నివారించేందుకు స్లాట్ బుకింగ్ ప్రక్రియ అమల్లోకి తీసుకొస్తున్నట్టు వెల్లడించారు. దీని వల్ల ఏ సమయంలో స్లాట్ తీసుకుంటే ఆ టైంకు వచ్చే వెసులుబాటు ఉంటుందని అంటున్నారు. రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించి ఈ విధానం అమల్లోకి తెస్తున్నారు.ప్రజలు నేరుగా ప్రభుత్వ వెబ్–సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్ధేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చన్నారు మంత్రి పొంగులేటి. స్లాట్ బుక్ చేసుకోనివారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాల్లో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారు. నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్దతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు.

### - అధిక రద్దీ కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకం

పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి, 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాల్లో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామన్నారు మంత్రి. ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బందిని నియమించామన్నారు. దీనివలన కుత్బుల్లాపూర్ కార్యాలయంలో 144 స్లాట్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రీ ఆర్గనైజేషన్ చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని అనుసంధానం చేసి పనిభారాన్ని ఈక్వల్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ విధానాన్ని ముందుగా రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట %–% సరూర్ నగర్ సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధిని విలీనం చేసినట్టు తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా దస్తావేజులను తయారు చేసుకోవడానికి వెబ్ సైట్‌లో ఒక మాడ్యూల్‌ని ప్రవేశపెట్టామని మొదటగా సేల్ డీడ్ దస్తావేజుల కోసమే ఈ సౌకర్యం ఉంటుందని ఇది కూడా ఐచ్ఛికమేనని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో దస్తావేజుపైన అమ్మినవాళ్ళు, కొన్నవాళ్లు, సాక్షులు మరియు సబ్ రిజిస్ట్రార్ వ్యక్తిగతంగా/భౌతికంగా సంతకాలు చేయడానికి చాలా సమయం పట్టడం వలన దస్తావేజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతుంది. దీని వలన ప్రజల సమయం వృథా అవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని నివారించడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఇ–సంతకం ప్రవేశపెడుతున్నామని ఈనెల చివరిలోగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

### - డబుల్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ

ప్రతిరోజు ఎక్కడో ఒకచోట డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందనే ఫిర్యాదులు ప్రజల నుంచి ఎక్కువగా వస్తున్నాయని, దీన్ని నివారించడానికి చట్టాన్ని సవరించబోతున్నామని తెలిపారు. డబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వివిధ రాష్ట్రాలు ఇప్పటికే చట్టాలను సవరించుకున్నాయని, అదే విధంగా తెలంగాణలో కూడా చట్టసవరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రిజిస్ట్రేషన్ చట్టంలో కొత్తగా సెక్షన్స్ 22కి సవరణ చేస్తూ సెక్షన్ 22–బి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రైతు

### - నంబూరి ప్రసాద్ అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే

**పుట్టపర్తి** విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన రైతు నంబూరి ప్రసాద్ అంత్యక్రియలకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. పుట్టపర్తి మండలం రాజువారి పల్లి గ్రామానికి చెందిన రైతు నంబూరి ప్రసాద్ పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందారు ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మంగళవారం ఆ గ్రామానికి విచ్చేసి ప్రసాద్ అంత్యక్రియలకు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ వీరాభిమాని అయిన మృతి తో తీవ్రంగా చలించిపోయిన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ఆ కుటుంబాన్ని పరామర్శించారు .మృతుడు ప్రసాద్ భౌతికాయానికి వారు పూలమాలవేసి నివాళు లర్పించారు. చిన్న వయసులోనే ప్రసాద్ మృతి అత్యంత బాధాకరమని ,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రసాద్ కుటుంబానికి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ తో పాటు పల్లె కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రసాద్ అంత్యక్రియలకు వందల మంది తరలివచ్చారు.

అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ఈ విషాద వార్తతో దుఃఖసాగరంలో మునిగిపోయారు.మృతుడు ప్రసాద్ తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించారని తెలిపారు . గ్రామంలో చిన్న వయసులోనే అత్యంత మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని ,అయన లేని లోటు తీర్చలేనిదన్నారు.

## మహిళల స్వయం ఉపాధి లక్ష్యంగా

## కూటమి ప్రభుత్వం చేయూత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి ( ప్రశ్న న్యూస్)మండల కేంద్రమైన దొనకొండలో మంగళవారం మహిళలకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతులసహకార ఆర్థిక సంస్థ లి ఆధ్వర్యంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూమహిళలు ఆర్థికంగా ఎదగాలని వారి స్వశక్తి పై నిలబెట్టాలని పారిశ్రామికవేత్తలుగా వారిని తయారు చేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల మార్కాపురం వచ్చిన సందర్భంలో కూడా మహిళల స్వయం ఉపాధికి ఆర్థిక పరిపుష్టతకు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతానని మాట ఇచ్చిన విషయం మీ అందరికీ తెలిసిందే. కూటమి ప్రభుత్వంలో మహిళల సాధికారికతకు ఆర్థిక పరిపుష్టికి ఎంతో కృషి చేస్తున్నాం. డ్వాక్రా సంఘాలను నెలకొల్పిన ఘనత మన తెలుగుదేశం పార్టీదే. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలలో ఒక మనోధైర్యాన్ని నింపగలిగాం కుటుంబాన్ని పోషించుకోగలం మా కాళ్ళపై మేము నిలబడగలమన్న నమ్మకం మహిళలలో కలిగించగలిగా ఒక మహిళగా నాకు మహిళల బాధలు తెలుసు మహిళల బాధ్యతలు తెలుసు అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు సంపూర్ణ భద్రత ఉంటుందని మీకు ఏ సమస్య వచ్చినా మీ ఇంటి కుటుంబబిడ్డగా మీ ఆడబిడ్డగా మీ అక్కగా మీ కూతురుగా నాకు నేరుగా వచ్చి చెప్పుకోవచ్చు అని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా మహిళలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వానికి మహిళలందరూ అండగా నిలబడాలని కోరారు ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ మంచి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత మహిళలు అన్నారు ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం దీపం త్రీ పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ అమలు చేస్తున్నామన్నారు త్వరలో ఉచిత బస్సు సౌకర్యం కూడా మన ప్రభుత్వం అందిస్తుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీదేవి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతులసహకార ఆర్థిక సంస్థఅధికారులు దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, మండల జడ్పిటిసి నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు వివిద హెూదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.

## జాత్రాగ్రౌండ్ అంగన్వాడీ కేంద్రంలో

## ఘనంగా పోషణ పక్షం ప్రారంభం

**- అంగన్వాడీ టీచర్ : శోభారాణి**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ సెక్టార్ పరిధిలోని జగిత్యాల బస్టాండ్ ఏరియా, జాత్రాగ్రౌండ్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్లు సౌందర్య, అంజమ్మ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్లు మాట్లాడుతూ పోషణ పక్షం కార్యక్రమాలను భాగంగా ఈనెల 08 నుండి 22వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా గర్భిణీల, బాలింతల,చిన్నారుల బరువు, ఎత్తు కొలతలు తీసుకొని తగిన జాగ్రత్తలు, సూచనలను సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శోభారాణి, ఆయా విజయ,గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై గ్రీవెన్స్ లో

## అర్జీలు స్వీకరించిన రెవిన్యూ మంత్రి

**- మంత్రి దృష్టికి శ్రీకాళహస్తి నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్లిన ఎమ్మెల్యే బొజ్జల**

**- త్రాగునీటి సమస్యలు తీర్చాలి**

**- స్మశాన వాటిక లను మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**- రెవెన్యూ సమస్యల పరిష్కరించాలి**



తిరుపతి (ప్రశ్న న్యూస్)కలెక్టర్ కార్యాలయంలో రెవిన్యూ మంత్రి నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గం లోని పలు సమస్యలు పరిష్కరించాలని అర్జీ ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రేణిగుంట గ్రామంలో వేసవికాలంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాజీవ్ నగర్ కాలనీలో జరిగిన భూకబ్జాలపై విచారణ జరిపించి పేదలకు పట్టాలు ఇప్పించాలని విన్నవించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ లకు అర్జీలు సమర్పించామన్నారు. అనంతరం ఏప్రిల్ 15వ తారీకున శ్రీకాళహస్తిలో నిర్వహించే జాబ్ మేళా పోస్టర్ ను కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు.

## పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

**రెడ్ ఫ్లాగ్ డిమాండ్**



**విజయవాడ(ప్రశ్న న్యూస్)** బిజెపి నేతృత్వంలోని ఎన్ డిఏ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని యంయల్ పిఐ రెడ్ ఫ్లాగ్ రెడ్ ఫ్లాగ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి మరీదు ప్రసాద్ బాబు ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంటగ్యాస్ ధర రూ. 825 ఉండగా అదనంగా 50రూపాయలు పెంచారు. ధీంతో బండ ధర రూ. 875 అయిందని, రూ. 9,1060 కోట్ల భారం దేశప్రజలపై పడిందని మండిపడ్డారు. పెట్రోల్, డిజిల్ పైన లీటరుకు రూ. 2 పెంచటం వలన అదనంగా దేశప్రజలపై 32వేల కోట్లు రూపాయల భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మూడోవసారి అధికారంలోకి వచ్చిన ఇప్పటికి గ్యాస్, పెట్రోల్, డిజిల్ లపైన అనేక సార్లు ధరలు పెంచి ఇప్పటికి దేశప్రజలపై 150వేల కోట్లు భారం వేసిందని విమర్శలు చేశారు. ఇవిగాక కేంద్రంలో భాగస్వామ్యంగా ఉన్నా టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు, ఇంటిపన్నులు, నీటి పన్నులు పెంచివేసి ప్రజలకు పెనుభారాలు వేశారు. ఉద్యోగులకు జీతాలు పెంచరు, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ఇవ్వరు, రైతులకు పండించిన పంటలకు కనీస మద్ధతు ధర ఇవ్వరు, కానీ జీవచ్ఛవంబువలె ఉన్న ప్రజలపై పెనుభారాలు మోపుతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హిందూవులకు అనుకూలం, ముస్లింలకు వ్యతిరేకం అంటూ వక్ఫ్ బోర్డు చట్టంలో సవరణల బిల్లు ఆమోదించుకున్నారు, ఈ పన్నుల భారం ముస్లింలకే పడుతుందా హిందూవులకు పడదా అన్ని మతాలకు చెందిన దేశప్రజలపై పన్నుల భారాలు పడవా అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలధీశారు. మూడు సిలిండర్ లు ఉచితంగా ఇస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసి, ఎన్నికలు ముగిసి అధికారం దక్కగానే ప్రజలపై తెడ్డు తిరగేశారని మండిపడ్డారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుమొహం పడుతుండగా, దేశీయంగా వాటి ధరలు పెంచడం ఏ కంపెనీల దోపిడీ లాభాల కోసం చేశారో ప్రజలకు తెలియజెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి4 పేరుతో పేదరికం నిర్మూలన, సంపద సృష్టించటమంటే పేద ప్రజలపై పన్నులు భారాలు మోపటమేనా అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆ ప్రకటనలో రెడ్ ఫ్లాగ్ రాష్ట్ర కార్యదర్శి మరీదు ప్రసాద్ బాబు డిమాండ్ చేశారు. పెంచిన అన్ని రకాల ధరలను, పన్నులను తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మార్కెట్ కమిటీల పాత్ర అమూల్యం



సాలూరు (ప్రశ్న న్యూస్)పార్వతీపురం, వ్యవసాయ రంగం అభివృద్ధికి మార్కెటింగ్ కమిటీలు కీలక పాత్ర అని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సాలూరు మార్కెటింగ్ కమిటీ నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించింది. ముఖి సూర్యనారాయణ చైర్మన్‌గా, సహా వైస్ చైర్మన్‌గా మింది సింహాచలం ను నియమించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నూతన పాలకవర్గ సభ్యులందరిని ఘనంగా సన్మానించి, హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూవ్యవసాయ రంగం అభివృద్ధికి మార్కెటింగ్ కమిటీలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. రైతుల ఉత్పత్తులకు సరైన ధర సమర్థమైన మౌలిక వసతులు, పారదర్శక విధానాల అమలులో ఈ కమిటీల పాత్ర అమూల్యమైనదని అన్నారు. ముఖి సూర్యనారాయణ అనుభవం కలిగిన, వ్యవసాయ సమస్యల పట్ల లోతైన అవగాహన కలిగిన నాయకులనీ , ఆయన నాయకత్వంలో ఈ కమిటీ రైతుల సంక్షేమానికి అనేక విలువైన నిర్ణయాలు తీసుకుంటుందని నమ్మకంగా చెప్పగలను అని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు బలపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. నూతన పాలకవర్గం రైతుల ఆశల్ని నెరవేర్చేందుకు కృషి చేస్తుందని ఆశిస్తున్నాను, అని గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. వైస్ చైర్మన్ మింది సింహాచలం, 15 మంది కమిటీ సభ్యులకు కూడా మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు తమ సమయపాలన, ప్రజాసేవా మనోభావంతో సాలూరు నియోజకవర్గ రైతాంగానికి శక్తివంతమైన మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు.

## ఈద్ మిలాఫ్ కార్యక్రమంలో పాల్గొన్న

## మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బైరా శంకర్



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) అంబర్ పేట్ మీ సేవ అసోసియేషన్ లెటర్ ప్యాడ్ ను ఆవిష్కరించిన తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ అనంతరం ఎస్ఆర్జి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబర్ పేట్ మీ సేవ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుల మతాలకతీతంగా ఈద్ మిలాఫ్ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ అబ్దుల్ మొహిద్, స్టేట్ లీగల్ అడ్వైజర్ రాయల ఉదయ్ కుమార్ , హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ముక్తాధర్ , అంబర్ పేట్ మీసేవ అసోసియేషన్ అధ్యక్షురాలు తుమ్మల జయంతి, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఆజార్ , సెక్రెటరీ మొహమ్మద్ అక్తర్ పాషా , సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి , కోశాధికారి హేమ సుందర్ , ఎగ్జిక్యూటివ్ నెంబర్ రాజ్ కిషోర్ , షేక్ అబ్దుల్ మొఘని, ఎండి ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సిరిసిల్ల రెండవ బైపాస్ చంద్రంపేట ఎక్స్ రోడ్ వద్ద ప్రమాదం**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) అధికారిక పర్యటన నిమిత్తం వెళ్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చూసి తన వాహనాన్ని ఆపారు. గాయపడిన యువకులను అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటన స్థలంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నాయని, అవి నిరంతరం పని చేసేలా చూడాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

## రాజన్న ఆలయ విస్తరణకు శ్రీకారం

**జూలై నుండి ఆలయ విస్తరణ పనులు ప్రారంభం**

**15న తుది ప్రణాళిక తయారీకి వేములవాడ రానున్న ఉన్నతాధికారులు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రజా భవన్ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్యక్షతన శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ విస్తరణ పనులపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఓఎస్డీ సోమరాజు సమక్షములో సమావేశము నిర్వహించి కమిషనర్ శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరైన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించి పలు నిర్ణయాలను తీసుకున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ ఆర్కిటెక్ట్ చే తయారు చేయబడిన ఆలయ విస్తరణ పనులకు సంబంధించిన నమూనాను పరిశీలించి కొన్ని మార్పులు, చేర్పులు రెండు రోజులలోగా చివరి ప్లాన్ తయారు చేయవలసిందిగా ఆర్కిటెక్ట్ ను ఆదేశించినారు. ఇట్టి పనులు చేపట్టుటకు రవాణా భవనముల శాఖ, దేవాదాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయుటకు నిర్ణయించనైనదని తెలిపారు. ఈ నెల 15 తేదిన కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, రవాణా, భవనల అధికారులతో పాటు కలిసి వేములవాడ ఆలయ పర్యటన చేయుటకు నిర్ణయించినారు. క్షేత్రస్థాయి పర్యటన చేసిన తదుపరి చివరి ప్లాన్ పైన తగు సూచనల విషయములో మరోసారి శృంగేరీ పీఠం వారి వద్దకు వెళ్ళుటకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 20 తేది లోపు పీఠాధిపతి సూచనలు తీసుకొని ఈ నెల 21వ తేదీన టెండరు ప్రక్రియ చేపట్టుటకు రవాణా, భవనాల శాఖ అధికారులను ఆదేశించనట్లు తెలిపారు.రాజన్న దర్శనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు రాజన్న దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలిగించకుండా జూన్ 15 నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయములో భక్తులకు దర్శనములు, అభిషేకములు, అన్నపూజాలు, కోడె మొక్కుబడి మొదలగునవి జరిపించుటకు నిర్ణయించినట్లు తెలిపారు. జూన్ 10 లోపు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము వద్ద భక్తుల సౌకర్యార్థము క్యూలైన్లు ఏర్పాటు, వేద పాఠశాల ముందు స్థలములో శృంగేరీ శంకర మటం ఖాళీ స్థలములో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి అభిషేకములు, నిత్య కళ్యాణము మొదలనునవి నిర్వహించుటకు వీలుగా తగు ఏర్పాట్లు చేయుటకు ఆలయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశములో రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ (సివిల్), ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ స్థపతి, దుర్గాప్రసాద్, ఆలయ ఈవో కే వినోద్,. టి రాజేష్, రఘునందన్, శరత్ కుమార్, సురేష్ అర్చకులు దేవస్థానము వారు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 15న ఎల్లారెడ్డి పేట మండలంలో వాటర్ షెడ్ యాత్ర

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి**



ఎల్లారెడ్డి పేట ( ప్రశ్న న్యూస్) ఏప్రిల్ 15 తేదీన వాటర్ షెడ్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కృషి సమాన్ యోజన 2.0 లో భాగంగా వాటర్ షెడ్ ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , అందులో భాగంగా ఏప్రిల్ 15న ఉదయం ఎల్లారెడ్డి పేట మండలంలో ఉదయం 9 గంటల 30 నిమిషాలకు దేవుని గట్టు తండా గ్రామంలో, మధ్యాహ్నం 2 గంటలకు గంభీరావు పేట మండలం మల్లా రెడ్డిపేట గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర ఉంటుందని తెలిపారు. వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వాటర్ షెడ్ నిర్మాణ భూమి పూజ మొక్కల పెంపకం శ్రమదానం వంటి పలు కార్యక్రమాలు ఉంటాయని గ్రామీణ అభివృద్ధి అధికారి తెలియజేశారు.

## యువకుడి అవయవ దానం

**విశాఖపట్నం** విశాఖలోని ఎంజిఎం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయిన 22 ఏళ్ల యువకుడు ఆశిష్ చువాల్సింగ్ అవయవదానం చేయడానికి అయన కుటుంబం అంగీకరించింది. ఒడిశాలో సునాబెడా గ్రామానికి చెందిన ఆశిష్ ప్రమాదవశాత్తు అస్వస్థతకు గురికావడంతో ఈనెల రెండో తేదీన విశాఖలో ఎంజిఎం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరాడు. వెంటిలేటర్ పై మూడు రోజులు చికిత్స పొందాడు. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. బ్రెయిన్ డెడ్ ఐనట్లు వైద్యులు నిర్ధారించారు. వారి కుటుంబ సభ్యులు ఆశిష్ అవయవాలు దానం చేసేందుకు ఒప్పుకున్నారు. ఈ యువకుడు గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు, చిన్న ప్రేగు మరియు క్లోమం దానం చేశారు. దీంతో విశాఖపట్నంలోని వివిధ ప్రాంతాల్లో వాటి అవసరం వున్నవారికి పంపించారు. ఆసుపత్రి యాజమాన్యం , సిబ్బంది ఘనంగా తుదివీడ్కోలు పలికి , ఆయన ధాతృత్వం పదిమందికీ ఆదర్శం కావాలని ఆకాంక్షించారు.

**ఎమ్మెల్యే ఫొటోలను ప్రొఫైల్ ఫొటోగా వాడుకుని..**

## 26 మంది యువతులను పెళ్లి పేరుతో నమ్మించి..

**హైదరాబాద్** టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక మోసాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. సోషల్ మీడియా ఉపయోగించుకుని మోసాలకు తెగబడుతున్నారు కొందరు వ్యక్తులు. తాజాగా ఓ వ్యక్తి ఏకంగా ఎమ్మెల్యే ఫొటోలను ప్రొఫైల్ పిక్ గా వాడుకుని యువతులను బురిడీ కొట్టించాడు. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 26 మంది యువతులను పెళ్లి పేరుతో నమ్మించి డబ్బులు దండుకున్నాడు. దీనికోసం షాడి డాట్ కామ్ ను ఉపయోగించుకున్నాడు. షాది డాట్ కామ్ మోసగాడి కేసులో సంచలన విషయాలు వెలుగుచూశాయి. ఐదు రోజుల కస్టడీ తీసుకుని విచారణ చేస్తున్న జూబ్లీహిల్స్ పోలీసులు. యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఫోటోను వాడుకున్నట్లు నిందితుడు జోగాడ వంశీకృష్ణ అలియాస్ హర్ష వెల్లడించాడు. నాలుగు రాష్ట్రాల్లో 26 మంది యువతులను పెళ్లి పేరుతో నమ్మించి డబ్బులు దండుకున్నట్టు విచారణలో తేలింది. యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తో పాటు కాకినాడలో ఒకే కాలేజీలో చదివిన వంశీకృష్ణ.. 2016 నుంచి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఫోటోను తన ప్రొఫైల్ ఫోటోగా వాడినట్లు వంశీ కృష్ణ తెలిపాడు. మోసాల కోసం స్నేహితుల పేర్లతో మూడు సిమ్ కార్డులు వాడినట్లు పోలీసులు గుర్తించారు.

## చిన్నంపల్లెలో ఉద్రిక్తత

**అన్నమయ్య** ఓబులవారిపల్లి మండలం పెద్దవరంపాడు రెవెన్యూ గ్రామంలోని చిన్నంపల్లె లో ఉద్రిక్తత నెలకొంది. సర్వే నెంబర్ 2202 లో స్థానికేతరులు జేసిబి తో భూ అక్రమ చేస్తుండగా, గ్రామ పరిధిలో ని దళితులు అడ్డుకున్నారు.

సోమవారం రెవిన్యూ అధికారులకు దళితులు అర్జీ ఇవ్వగా,మంగళవారం స్థానికేతరులు జేసిబి తో ప్రభుత్వ భూముల చదును చేయబోయారు. రెవెన్యూ అధికారులు దళితులను వెళ్ళిపోవాలని చెప్పి,జెసిబి ని పంపక పోవడంతో దళితులు వాగ్వాదానికి దిగారు. ..

# రక్షణ మంత్రిత్వ శాఖ అధికారులతో భేటీ: సిఇవో



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ని సందర్శించారు జాయింట్ సెక్రటరీ, రక్షణ మంత్రిత్వ అధికారి రాకేష్ మిట్టల్.బోర్డు పరిధిలో నెలకొన్న మౌళిక సమస్యలు పై ఉన్నత అధికారులతో చర్చించారు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అధికారులు.కంటోన్మెంట్ పరిధిలో వర్షం నీళ్ళు వడిసి పట్టే విధానాన్ని అమలు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థతో పాటు అభివృద్ధి పై చర్చా జరిగింది.రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి ఈ మధ్యనే సర్వీస్ చార్జీలు బకాయిలకు సంబంధించిన "20"కోట్లు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఖాతాలో జమ అయినట్లు,మరొ విషయం నిన్న మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో నూతన బిల్డింగ్ బైలాస్ ఆమోదం పొందిన నూతన భవన నిబంధనల పై ప్రజాప్రతినిధులుఅభిప్రాయాలు తెలియజేయండి జరిగిందన్నారు.అదిగాక భవన నియమితీకరణ పథకం (బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీం)పై కొన్ని సలహాలు సూచనలుతెలియజేశారు. ఇది సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివసించే ప్రజలందరికీ ప్రయోజనం కలిగించడమే కాకుండా బోర్డుకు ఆదాయం గణనీయంగా పెరుగుతోంది సమావేశంలో సిఇవో మధుకర్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రేమ్ చంద్ అడిషనల్ డైరెక్టర్ జనరల్,మినిస్టర్స్ ఆఫ్ డిఫెన్స్ అమోల్ జగ్తాప్ జీ డైరెక్టర్, డిఫెన్స్ ఎస్టేట్ సదరన్ కమాండ్.దినేష్ కుమార్ రెడ్డి డిఫెన్స్ ఎస్టేట్ ఆఫిసర్, పల్లవి విజయ్ వంశీ జాయింట్ సిఇవో, నామినేటెడ్ సభ్యులు నర్మదా మల్లికార్జున్, బిజెపి సీనియర్ నాయకుడు భానుక మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### షెడ్యూల్డ్ కులములు అభివృద్ధికి

# కార్యాచరణ ప్రణాళికలు

**- ఆగస్టు 14 నుండి మే 10 లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి: కలెక్టర్ ఆనంద్**



**నెల్లూరు (ప్రశ్న న్యూస్)** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈ ఏడాది రూ 51.81 కోట్లతో1240 మంది లబ్ధిదారులకు పలు యూనిట్లు మంజూరు చేయుటకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు , మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు ,మున్సిపల్ కార్పొరేషన్ లో 1240 మంది ఎస్సీ లబ్ధిదారులకు రూ 51.81 కోట్ల విలువ గల యూనిట్లను బ్యాంకుల ద్వారా అందించనున్నామన్నారు. ఇందులో రూ. 20.46 కోట్లు సబ్సిడీ గాను రూ 28.75 కోట్లు బ్యాంకు రుణాలు గాను, రూ 2.59 కోట్లు లబ్ధిదారుల వాటాగా నిర్ణయించడం జరిగిందనీ అన్నారు. ఈనెల 14న అంబేద్కర్ జయంతి నుండి మే 10లోగా ఆన్లైన్లో ఓబి ఎంఎంఎస్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 11వ తేదీ నుండి మే 20వ తేదీ వరకు లబ్ధిదారులు ఎంపిక మండల సెలెక్షన్ కమిటీ ద్వారా జరుగుతుందని, 21 నుండి 27వ తేదీ వరకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాను బ్యాంకులకు ఎంపీడీవో లు పంపుతారని కలెక్టర్ తెలిపారు .మే 28 నుండి జూన్ 12 వరకు బ్యాంకులో రెండు ఖాతాలు ఓపెన్ చేసుకోవాలని, జూన్ 13 నుండి 20వ తేదీ వరకు ఎంపికైన లబ్ధిదారులకు పరిపాలనాపరమైన ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. జూన్ 21 నుండి ఆగస్టు 9 లోగా యూనిట్లు గ్రౌండ్ చేయాల్సి ఉంటుందన్నారు .

# శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా జగన్ రెడ్డి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (ప్రశ్న న్యూస్)ప్రజాస్వామ్య వ్యవస్థలను బ్లాక్ మెయిల్ చేయాలని జగన్ రెడ్డి చూస్తున్నారు రాష్ట్రంలో వైసీపీ శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్గా మారిందని,ఎక్కడ శవం దొరికితే అక్కడ జగన్ రెడ్డి గద్ద లాగా మారి, ఊసరవెల్లి లాగా తన రంగును,మాటను మారుస్తున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత కూడా జగన్ రెడ్డి తీరులో ఎటువంటి మార్పు కనిపించటం లేదు, ఐదేళ్ల పాలనలో చేసిన అరాచకాలకు విసుగుచెందిన ప్రజలు కనీసం ప్రతిపక్ష హొదా ఇవ్వలేదనే విషయం తెలిసినా వైసీపీ తనతీరును మార్చుకోవడం లేదు, వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలే హత్యలు, హత్యాచారాలు, లైంగిక వేధింపులకు పాల్పడితే నోరు మెదపని జగన్ రెడ్డి ప్రస్తుతం ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నపుడు అన్ని వ్యవస్థలను వాడుకొని,ఇప్పుడు అదే వ్యవస్థ పై దాడి చేయడం అనేది ప్రజాస్వామ్య రాజకీయ నేత లక్షణం కాదని, అధికారంలో ఉన్నప్పుడు పోలీసు వ్యవస్థను వాడుకుని ప్రతిపక్ష నేతలపై భౌతిక దాడులు, తప్పుడు కేసులు పెట్టడానికి ఉపయోగించుకున్న ఆయన ఇప్పుడు విపక్షంలోకి వెళ్లే సరికి ఆ వ్యవస్థ బట్టలూడదీస్తానని హెచ్చరిస్తున్నారని ఇది మొత్తం వ్యవస్థను బ్లాక్ మెయిల్ చేయటమేనని, మీ బెదిరింపులకు ప్రజాస్వామ్య వ్యవస్థలు లొంగవని, ఒక పార్టీకి అధినేతగా ఉన్న జగన్ రెడ్డి ఇలాంటి భాషను మార్చుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హితవు పలికారు.

# బోయిన్ పల్లి మార్కెట్లో కమ్మటి రుచులు దొరికేనా.?



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో ఆధునాతన హంగులతో సరికొత్తగా నిర్మాణం చేపట్టిన తెలంగాణ మార్కెటింగ్ శాఖ అధికారులు. నిన్న మంగళవారం ఉదయం 11:30 నిమిషాలకు ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, సెక్రటరీ ఎం వేంకన్న సమక్షంలో టెండర్ ప్రక్రియ మొదలైంది.ఈ టెండర్ లో నాలుగు పాల్గొన్నారు.రమేష్ యాదవ్:1,50,000. రెండో వ్యక్తి సాగర్ సింగ్:1,90,000. మూడో వ్యక్తి:సర్వేష్ సింగ్:2,11,214. నాల్గో వ్యక్తి రితికేష్:2, 80,786. వీరిలో అత్యధికంగా:2,80,786. ఉన్న వ్యక్తి రితికేష్ కాగా అతనికే సొంతం అయిందని బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు పేర్కొన్నారు.అలాగే గత కొంత కాలంగా బోయిన్ పల్లి మార్కెట్ లో క్యాంటీన్ టెండర్ సొంతం చేసుకుంటూ అందరికి సేవలు అందిస్తున్నారు.కానీ గతంలో కేవలం "72000"వేలకే సొంతం చేసుకుని అందరికీ చుక్కలు చూపించారు.నిర్వహకులు చేసిన ఘనత ఏమైనా ఉంది అంటే అది కేవలం "టీ"విక్రయించి సొమ్ము చేసుకున్నారే తప్ప మరేమీ లేదు.బోయిన్ పల్లి మార్కెట్లో సువిశాలమైన కిచెన్ తో పాటు డైనింగ్ హాల్ సూపర్ గా ఉంటుంది.కానీ కమ్మనైన అల్పాహారం ఉండదు ? ఎందుకు అంటే దానికి సమాధానం ఉండదు. మరో గొప్ప విషయం ఏమిటంటే బోయిన్ పల్లి మార్కెట్ లో "బయో గ్యాస్ కేంద్రం ఉన్న విషయం అందరికి తెలిసిందే. రైతులు పంపిన సరుకుకు ధర లేకపోయినా,నాసిరకం పంట వచ్చినా, డామేజ్ అయిన సరుకు దిగుమతి అయిన, వివిధ కారణాల వల్ల మిగిలిన సరుకులు యార్డు అధికారులు బయో గ్యాస్ కేంద్రానికి తరలిస్తారు.దాన్ని ద్వారా ఉత్పత్తి అయిన కరెంట్, క్యాంటీన్ కి, వీధి దీపాలకు, కార్యాలయానికి ఉపయోగిస్తున్నట్లు గతంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అధికారులు తెలిపిన విషయం విదితమే.కానీ ఇన్ని సౌకర్యాలు కల్గిన మార్కెట్లో ఎందుకు రూచి కరమైన అల్పాహారం అందించకపోవడం, వారి అంతర్యం ఏమిటి.? అసలు బోయిన్ పల్లి మార్కెట్ కి వచ్చి పోయే ఖరీదు దారులు, రైతులు, వాహనదారులు, కమీషన్ ఏజెంట్లు ఎందుకు "వారి చూపు "మార్కెట్ అవతలివైపు ఉన్న "ఉడిపి హొటల్స్"పై కేంద్రీకృతమై ఉంటుంది.గత టెండర్ నిర్వాహకులు కేటాయించిన చోటు టీ స్టాల్స్ ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ మలుపులు కబ్జా చేసి ఎధేచ్ఛగా వ్యాపార లావాదేవీలు నిర్వహించడం అలాగే యార్డు అధికారులు నిమ్మకు నిరెత్తన్నట్లు వ్యవహరించడం ఇద్దరికీ సరిపోయింది.ఇప్పుడన్న నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ భవిష్యత్తుని ఎలా తీర్చిదిద్దుతుందో వేచి చూడాల్సిందే. మార్కెట్ వర్గాలు విజ్ఞప్తి: కొత్తగా కొలువుదీరిన కమిటీ క్యాంటీన్ నిర్వాహకులు పై ఒకన్నేసి ఉంచితే వాస్తవాలు వెలుగు చూస్తాయని,అలాగే క్యాంటీన్ భవనంలోసుచిశుభ్రత లేకుండా వ్యవహరించడం,నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే బోయిన్ పల్లి మార్కెట్లో క్యాంటీన్ మెట్లు ఎక్కేవాడు కానరాడు.ఇప్పటికైనా కమిటీ, అధికారులు చొరవతో క్యాంటీన్ నిర్వాహకులు అల్పాహారం రూచి కరంగా ఏర్పాటు చేస్తే రైతులకు, కమీషన్ దారులకు, ఖరీదు దారులకు, హమాలీలకు సమయం వృధా కాకుండా ఐదు లేక పది నిమిషాల్లో టిఫిన్ చేసి కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు మార్కెట్ వర్గాలు. ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్, అలాగే సమస్యలు కూడా అంత చిన్నవేమీ కావు. ప్రతిదీ ఓ పెద్ద సమస్యే.అసలు నిన్న మంగళవారం రోజున మార్కెట్ కమిటీ క్యాంటీన్ టెండర్ ద్వారా:2,80,786 రూపాయలు తన ఖాతాలో వేసుకుంది.మరి మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన "టీ స్టాల్"సంగతేంటి.? ఎవరి అండదండలతో ఈ అక్రమ వ్యాపారం జరుగుతోంది.ఆ అస్మదీయుడు ఎవరికి "కప్పం"కడుతున్నారు.ఈ వ్యాపారం వల్ల నిత్యం మార్కెట్లో కి వచ్చి పోయే భారీ వాహనాలకు అంతరాయం ఏర్పడుతుంది.కొన్ని సందర్భాల్లో తిరుమల గిరి వైపు వెళ్లే వాహనాలు మలుపు తిరుగుతున్నప్పుడు భయం భయంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది.అసలే మార్కెట్, డబుల్ మార్కెటైతే పరిస్థితి ఊహించలేం అంతా ట్రాఫిక్ జామ్, సాధారణ దినాల్లో కూడా ఉదయం పూట ట్రాఫిక్ జాం మార్కెట్ ప్రాంగణం వద్ద చోటు చేసుకుంటుంది.కమిటీ ఛైర్మన్ కి మార్కెట్ వర్గాలు విజ్ఞప్తి ప్రధాన ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తొలగిస్తే చాలు బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ గ్రేడ్ టూ సత్యనారాయణ, గ్రేడ్ త్రీ మహ్మద్ కాజా, డిఇఓ మధు, మార్కెట్ వైస్ ఛైర్మన్ దేవేందర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అసభ్యంగా ప్రవర్తిస్తున్న హెడ్ మాస్టర్ గంగా రెడ్డి పై ఎంక్వైరీ కమిటీ

**- జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము**

**-విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఉపాధ్యాయుల పట్ల చట్టం ప్రకారం శిక్షలు ఉన్నాయి**

**-జువెనైల్ జస్టిస్ యాక్ట్ సెక్షన్ 75 ప్రకారం, పిల్లల పట్ల క్రూరత్వానికి పాల్పడితే, ఐదేళ్ల వరకు కఠిన కారాగార శిక్ష, రూ. 5 లక్షల వరకు జరిమానా**

**-ఇలాంటి వ్యక్తులు ఉపాద్యాయ వృత్తికే కళంకం అంటున్న ప్రజలు, ప్రజా సంఘాలు**

**జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అమ్మాయిలతో, అసభ్యంగా ప్రవర్తిస్తున్న హెడ్ మాస్టర్ గంగా రెడ్డి పై ఎంక్వైరీ కమిటీ వేస్తున్నట్టు జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. జగిత్యాల రూరల్ ప్రాంతం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అమ్మాయిలతో, హెడ్ మాస్టర్ గంగా రెడ్డి అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్టు స్కూల్ విద్యార్థినులు, తల్లి తండ్రులు జిల్లా విద్యాధికారి రాము కు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే. జగిత్యాల రూరల్ ప్రాంతం లోని ఒక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులతో హెడ్ మాస్టర్ గంగా రెడ్డి తన ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నాడని, వేధింపులకు గురి చేస్తున్నాడని జిల్లా విద్యాధికారి రాముకు మొర పెట్టుకొట్టుకున్న విషయం తెలిసిందే.జిల్లా విద్యాధికారి హెడ్ మాస్టర్ పై ఎంక్వైరీ కమిటీ వేస్తున్నట్టు తెలిపారు.

జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసిన **విద్యార్థినులు:** ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న అమ్మాయిలతో, హెడ్ మాస్టర్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్టు, స్కూల్ విద్యార్థినులు, తల్లి తండ్రులు జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్ లో కూడా పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించే ఉపాధ్యాయుల పట్ల చట్టం **ప్రకారం శిక్షలు ఉన్నాయి :** విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు, దీనికి జైలు శిక్ష, జరిమానాతో పాటు ఇతర శిక్షలు కూడా ఉండవచ్చు.

**చట్టపరమైన అంశాలు:**

**పిల్లల పట్ల క్రూరత్వం:** జువెనైల్ జస్టిస్ యాక్ట్ సెక్షన్ 75 ప్రకారం, పిల్లల పట్ల క్రూరత్వానికి పాల్పడితే, ఐదేళ్ల వరకు కఠిన కారాగార శిక్ష, రూ. 5 లక్షల వరకు జరిమానా విధించవచ్చు.

**తక్షణమే చర్యలు:** అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి, తద్వారా విద్యార్థులకు భద్రత కల్పించవచ్చు.

**పోలీసు కేసు:** అసభ్యకరమైన చర్యలకు పాల్పడిన ఉపాధ్యాయులపై పోలీసులు కేసు నమోదు చేయవచ్చు.

**న్యాయస్థానం:** న్యాయస్థానం కేసు విచారించి, నిందితుడికి తగిన శిక్షను విధిస్తుంది.

**ప్రైవేట్ ట్యూషన్ టీచర్లపైనా:** ప్రైవేట్ ట్యూషన్ టీచర్లు కూడా ఈ చట్టాల పరిధిలోకి వస్తారు, వారు కూడా విద్యార్థులతో



అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు.

# పి 4 తోనే పేదరిక నిర్మూలన సాధ్యం

**- సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్ తో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు.**

**- దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే**

**- రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు**

**- డెహ్రాడూన్ లో జరిగిన చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి**

**అమరావతి( ప్రశ్న న్యూస్)**పి - 4 తోనే పేదరిక నిర్మూలన సాధ్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. కేంద్ర సామాజిక న్యాయం సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులతో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రెండవ రోజు సమావేశంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న పి -4 పై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రజెంటేషన్ ని ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు ఆసక్తిగా తిలకించారు. ప్రజెంటేషన్ అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఏపీలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు. విజన్ 2047 లో భాగంగా ఉగాది నాడు పి - 4 పథకం ప్రారంభించి పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. సమాజంలో 10 శాతం ఉన్న ధనవంతులు 20 ఉన్న పేదల అభివృద్ధికి సహకరించాలి. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చి ఈగల్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం. జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం. దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల నుంచి రూ.15 వేలు ఫించన్ అందిస్తున్నాం. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అనుసంధానంతో పారిశుద్ధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం పీఎంఏవై కింద ఇచ్చే దానికి అదనంగా ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్సిలకు రూ. 50 వేలు ఏపీలో కూటమి ప్రభుత్వం ఇస్తోంది. పీఎం ఆదర్శ గ్రామ యోజన కింద కేంద్ర ప్రభుత్వం గ్రామానికి ఇస్తున్న రూ. 21 లక్షల్ని రూ.75 లక్షలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నా. పుట్టుకతోనే పిల్లల్లో ఆటిజం, వినికిడి లోపాలు గుర్తించేందుకు ప్రత్యేక పరికరాల్ని ప్రతి మెడికల్ కాలేజీల్లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహకారం తీసుకోవాలి.



వృద్ధులకు, ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు ఇస్తున్నాం. వృద్ధుల కోసం అన్ని జిల్లాల్లో వృద్ధాశ్రమాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేయిస్తున్నామని, ఎస్సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మంత్రి డోలా ధన్యవాదాలు తెలిపారు.

# రాజన్న ఆలయ విస్తరణకు శ్రీకారం

**- హైదరాబాద్ లో ఉన్నతాధికారులతో సమీక్ష లో.... ఆది శ్రీనివాస్**

**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయ విస్తరణ పనులకోసం వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శాలజా రామయ్యర్,తదితర ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. జూలై నుండి ఆలయ విస్తరణ పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈనెల 15న తుది ప్రణాళిక



తయారీకి వేములవాడ కు ఉన్నతాధికారులు రానున్నట్లు



ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ వెల్లడించారు.

## గంజాయి సమాచారం టోల్ ఫ్రీ నంబరు 1972కు తెలియజేయాలి

**కలెక్టరు విజయ కృష్ణన్**

**కఠిన చర్యలతో జిల్లాలో గంజాయి కట్టడి**

**పోలీసు సూపరింటెండెంటు తుహిన్ సిన్హా**



**అనకాపల్లి (ప్రశ్న న్యూస్)** గంజాయి కి సంబంధించిన సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నంబరు 1972 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు అద్యక్షతన, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో పోలీస్, సెబ్, ఆర్.టి.సి, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, కోస్ట్ గార్డ్, మెరైన్, జీఆర్పీ, మత్స్య శాఖల అధికారులతో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం నిర్వహించారు.

సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ కమిటీలో శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గంజాయి రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలలో సంబంధిత ప్రధానోపాద్యాయులు, ప్రిన్సిపాల్స్, వార్డెన్స్ విద్యార్థులతో ఈగల్ క్లబ్ లు ఏర్పాటుచేయాలని తెలిపారు. పాఠశాలలు,కళాశాలల పరిసరప్రాంతాలలో పత్యేక నిఘా పెట్టాలని సూచించారు. గంజాయి వినియోగం, అమ్మకాలు జరిగే సమాచారం వెంటనే తెలియజేయాలన్నారు. 1972 టోల్ ఫ్రీ నంబరుపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని, సమాచారం అందించిన వారి వివరాలు ఎవరికి తెలియదనే విషయంపై భరోసా కల్పించాలని, ఎక్కడైనా గంజాయికి సంబంధించిన కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే అధికారులకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విమానాశ్రయాలు, పోర్టులలో దిగుమతులు, వచ్చే ప్రయాణీకలను తనిఖీ చేయ్యాలని, ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు.

## బోనమెత్తిన మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మెదక్ మండల పరిధిలోని శివయ్య పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలోనిర్వహిస్తున్నటువంటి పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిలో పాల్గొన్న కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వంటి పెద్దమ్మతల్లి బోనాల కార్యక్రమానికి నన్ను ముఖ్య అతిథిగా పిలిచినందుకు శివయ్య పల్లి గ్రామ ప్రజలకు నా తరపునుండి వారికి మరియు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు తెలిపారు

ఈ సందర్భంగా శివయ్య పల్లి గ్రామ ప్రజలు మరియు ముదిరాజ్ సంఘం నాయకులు కొల్చారం మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ ను శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## కోడూరు బాలుకు కీలకమైన స్థానం మహానాడులో ప్రకటనయ్యేనా..?



**తిరుపతి(ప్రశ్న న్యూస్)** ప్రతిష్టాత్మకమైన ఎన్నికల్లో పొత్తుతో సంబంధం లేకుండానే అత్యధిక మెజార్టీతో అధికారాన్ని చేపట్టే అవకాశం వచ్చినా రాష్ట్రాన్ని సుభిక్షంగా కాపాడాలనే ఉద్దేశంతో కూటమి మిత్రపక్షాలైన బిజెపి,జనసేనతో జతకట్టి ఎన్డీఏ కూటమిగా అవతరించడం జరిగింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర సంపదపై దృష్టి పెట్టి కూటమి అభ్యర్థులకు అవకాశం కల్పించి జెండా మోసిన నేతలకు నిరాశ కల్గించినా అభివృద్ధి ధ్యేయంగా అభివృద్దే లక్ష్యంగా పెద్దాయన చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా అడుగులు వేస్తున్న సందర్భంగా ఎన్నో కీలకమైన నిర్ణయాలతో ప్రగతి పథంలో అడుగులేస్తున్న తీరు అద్భుతమని చెప్పవచ్చు.ఈ నేపథ్యంలో డాక్టర్ ఆవుల సుబ్రహ్మణ్యంలో కీలక బాధ్యతలు కాస్త ఆలస్యమైన మహానాడులో ప్రకటన అయ్యే అవకాశం ఉందని ఒక సగటు మనిషిగా తెలియజేయడం జరిగింది.డాక్టర్ ఆవుల సుబ్రమణ్యం కంటే డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం అనే పేరే నియోజవర్గ ప్రజలకు, కార్యకర్తలకు,నేతలకు తెలిసిన పేరు, ఇతడు స్వతహాగా వైద్యుడు, అంతేకాకుండా ఒక విద్యాసంస్థను నెలకొల్పి ఎందరికో బడుగు వర్గాలకు ఉచిత విద్యను అందిస్తూ తన ఉదారతను చాటుకుంటున్నాడు. ఇతడికి సీఎం చంద్రబాబు నాయుడు బాల్యమిత్రుడు,సినీ నటుడు స్వర్గీయ మాజీ మంత్రి శివప్రసాద్ ఒక గాడ్ ఫాదర్, ప్రత్యేక హెూదా,ప్రత్యేక రాష్ట్రం కొరకు ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన అతడు నేను సైతం అంటూ ఎన్నో ఆటుపోట్లను,ఎన్నో నిరసనలతో తనదైన శైలిలో వానని పలికిస్తూ పార్టీకి తన విధేయతను చాటుకున్నాడు. ఆటో కార్మికులకు భరోసాగా నిలుస్తూ గౌరవ అధ్యక్షులుగా వారికి మద్దతు నిలుస్తూ నేనున్నానంటూ ఆత్మీయతను చదువుకున్న గొప్ప మానవతావాది. అంటూ సమాజ సేవలో ఇటు రాజకీయాలలో ప్రతిపక్షంలో ఉన్నను అధికారంలో ఉన్నను ఒకే విధంగా చరిష్మాతో ప్రజాసేవకు అంకితమైన ఎలైట్ ఆసుపత్రి అధినేత,సుధా సిటిజన్ లిటిల్ హై స్కూల్ అధినేత,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఆవుల సుబ్రహ్మణ్యం అలియాస్ డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం.తన తండ్రి పెద్దాయన ఎన్టీఆర్ పార్టీ స్థాపించినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ వైపే నడుస్తున్న నేపథ్యంలో ఆయన తనయుడిగా డాక్టర్ కోడూరు బాల సుబ్రహ్మణ్యం అడుగుజాడల్లో నడుస్తూ టిడిపి వైపు పరుగులు తీస్తూ తన అభిమానాన్ని చాటుకుంటూ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితమిస్తూ తిరుపతి నియోజవర్గంలో తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న వ్యక్తుల్లో అతి కీలకమైన వ్యక్తి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం గత అసెంబ్లీ ఎన్నికల్లో నూటికి నూరు శాతం తిరుపతి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఏర్పడినప్పటికి చివరి నిమిషంలో పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించడం గమనార్హం.వీరి సేవలను గుర్తించి అధిష్టానం తిరుపతి నియోజవర్గ ఇన్చార్జిగా నియమిస్తారని ప్రచారం జరుగుతుంది. వీరికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీ ప్రస్తుత ఎమ్మెల్యే సుజనా చౌదరి అండ దండలతో పాటు అభిమానుల ఆశీస్సులు,భగవంతుని దీవెనలు ఉన్నాయని చెప్పొచ్చు.పెద్దాయన చంద్రబాబు,లోకేష్ బాబు ఎటువంటి సముచితమైన స్థానాన్ని కల్పిస్తారో మహానాడు వరకు వేచి చూడక తప్పదు.

## రామంతపూర్ డివిజన్ లో

# జోరుగా అక్రమ కట్టడాలు

- టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోరు
- కాసులు కనబడితే అక్రమ నిర్మాణాలు కనపడవా.?
- ప్రభుత్వం మారిన అధికారుల పనితీరు మారదా.?
- అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న అధికారులు





ప్రజాప్రశ్న

అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసిపి పై ఎమ్మెల్యే ఆగ్రహం



ప్రజాప్రశ్న

అధికారుల అవినీతి అక్రమాలను

ప్రశ్నించిన ఉప్పల్ ఎమ్మెల్యే

- చాలావరకు అవినీతికి అక్రమాలకు వత్తాసు పలికే ఎమ్మెల్యే
- ఎమ్మెల్యేలు అవినీతి అధికారులను ప్రశ్నించడం ఇంతవరకు చూడలేదు
- బండారి లక్ష్మారెడ్డి నీ ప్రతి ఎమ్మెల్యే ఆదర్శం తీసుకోవాలి
- ఉప్పల్ నియోజకవర్గంలో అవినీతి అధికారుల గుండెల్లో గుబులు

**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** రామంతపూర్ డివిజన్ లో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన చూసి చూడనట్టు ఉంటున్నారని స్థానికులు మండి పడుతున్నారు. ఏడిఆర్ఎం హాస్పిటల్ కు వెళ్లే దారిలో శారద నగర్ లో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా కమర్షియల్ నిర్మాణం చేపడుతున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని కాసులు కనబడితే టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాలు కనపడవా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రామంతపూర్ డివిజన్లో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ప్రతి గల్లీలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, ఉప్పల్ సర్కిల్లో ప్రభుత్వ అనుతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణాల వైపు కూడా చూడకుండా అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారని, జోనల్ కమిషనర్ ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై విచారణ చేపట్టి ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మున్సిపల్ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న అధికారుల పై అక్రమ నిర్మాణదారుల పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బోర్డు బిల్డింగ్ బైలాస్ ఓకేనా

# ఎంఓడి తీపి కబురు చెప్పేనా.?

- గతంలో రెండుసార్లు ప్రతిపాదనలు పంపిన బోర్డు, అటకెక్కిన ఆలోచన అయిన వదలని అధికారులు
- వాడి వేడి చర్చలో అంతుపట్టని విషయాలపై చర్చ
- ఓట్లు వేసిన ప్రజలకు సమాధానం చెప్పాలి.కూర్చి ముఖ్యం కాదు ప్రజల ఆశీస్సులు
- బోర్ వెల్స్ మేటనెన్స్ మాతో కాదు,చేతులు ఎత్తేసిన సిఇవో
- "516" బోర్లకు అండదండలతో బోర్డు ఉండాల్సిందే ఎమ్మెల్యే
- రక్షణ మంత్రిత్వ శాఖ భూముల్లో ఉన్న ప్రజలకు మరుగుదొడ్లు మంజూరు
- తుర్కపల్లిలో ఉన్న భూములు వ్యాపార సముదాయాలకు ఇస్తే ఆదాయం
- గాంధీ కమ్యూనిటీ హాలు పరిస్థితి ఏంటి అని ప్రశ్నించిన ఎమ్మెల్యే





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో నిన్న మంగళవారం ఉదయం 11:00 గంటలకు బోర్డు ఎజెండా పై సమావేశం. కంటోన్మెంట్ సిఇవో మధుకర్ నాయక్ ఎజెండాలో ఉన్న ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించారు. సాధారణ బోర్డు సమావేశంలో ముఖ్యంగా చర్చలోకి వచ్చిన అంశం బిల్లింగ్ బైలాస్, వాస్తవానికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో బిల్లింగ్ బైలాస్ "1924"కి చెందినది.ఇది బ్రిటిష్ కాలం నాటి బైలా.దాన్ని దశల వారీగా అధికారులు ఎఫ్ఎస్ఐ 0:5 నుంచి 1:5 వరకు పెంచారు.బోర్డు పరిధిలో ఉన్న ప్రజల వొత్తిడి కారణంగా రక్షణ మంత్రిత్వ శాఖ "2006 "యాక్ట్ పార్లమెంటులో ఆమోదం తెలిపిన తర్వాత కొంత మేరకు ఉపసమనం కల్గింది.ఆయన కూడా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాత్రం అభివృద్ధి చెందకపోవడం దురదృష్టకరం. ప్రస్తుతం కంటోన్మెంట్ చూట్టు పక్కల అభివృద్ధి పరుగులు తీస్తుంటే, కంటోన్మెంట్ ఓ అటాన్మాస్ బాడీ కావడంతో, పక్కనే ఉన్న మున్సిపాలిటీ అయిన జిహెచ్ఎంసి "డీమ్డ్".ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ అధికారులు జిహెచ్ఎంసి తరహాలో గౌరవ వేతనం, సెలవులు తదితర అంశాలపై పాలన చోటు చేసుకుంటుంది.
అన్ని బాగున్నాయి కానీ బోర్డు పరిధిలో మాత్రం మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కంటోన్మెంట్ పూర్తి స్థాయిలో వైఫల్యం చెందిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.
బోర్డు పరిధిలో భవన నిర్మాణాలు చేపట్టాలంటే అంత ఆషామాషీ వ్యవహారం కాదు.నిర్మాణ అనుమతులు కావాలంటే ఒకటి కాదు రెండు కాదు నాలుగు ఎన్వోసిలు తప్పని సరి.ఏ ఒక్కటి లేకపోతే అనుమతులు నిరాకరిస్తారు. వీటి అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ కొన్ని సంస్థలు ద్వారా నూతన బిల్డింగ్ బైలాస్ ను ఆవిష్కరించారు. దీన్ని నిన్న బోర్డు సమావేశంలో బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్, నామినేటెడ్ సభ్యులు నర్మదా. బోర్డు పరిధిలో నాలుగు జోన్ లుగా కేటాయించి ఒక్కోక్క జోన్ లో ఎలాంటి నిర్మాణాలు అవసరం, వాటి వివరాలు బైలాలో పొందుపరిచారు. ఈ బిల్డింగ్ బైలాస్ రక్షణ మంత్రిత్వ శాఖకు పంపుతున్నట్లు సమావేశంలో సిఇవో వెల్లడించారు. వీలైనంత త్వరగా ఆమోదంతో వస్తుందన్నారు. బోర్డు సమావేశంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, సివిల్ మెంబర్ హర్షం వ్యక్తం చేశారు. **బోర్ల పై బోర్డులో ఎమ్మెల్యే సిరియస్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారుల లెక్కల ప్రకారం బోర్డు పరిధిలో ఉన్న కాలనీలు, బస్తీలు కలిపి సుమారు "516"బోర్ వెల్స్ ఉన్నాయని తెలిపారు. కొన్ని బోర్లు మాత్రం ఐదువందల అడుగుల మేర లోతులో నీటిని కల్గిస్తున్నాయి, మరికొన్ని మూడు వందల ఫీట్లు లోతులో ఉన్నాయి.ప్రస్తుతం బోర్డు పరిధిలో ఉన్న ప్రజలు నీటి సరఫరా విషయంలో అల్లాడి పోతున్నారు,అదిగాక నియోజకవర్గంలో ఎక్కడ పర్యటించిన ప్రజలు ముఖ్యంగా బోర్ వెల్స్ పై గళం విప్పుతూ,కన్నీటి పర్యంతమయ్యుతున్నారని.ఇంత పెద్ద సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.దీనికి కారణం బోర్డు నిర్లక్ష్యమే, ఇది సరైన పద్ధతి కాదని, బోర్డు ఖజానా ఖాళీ అని,ఈ సమస్య మేం పరిష్కరించలేమనడం, నెల, రెండు నెలలు సెవా చేయాలన్న సుమారు నెలకి యాభై లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నట్లు సిఇవో మధుకర్ నాయక్ చెప్పి,
చేతులు ఎత్తివేయడం సరైన విధానం కాదన్నారు ఎమ్మెల్యే. అలాగే కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని మొత్తం 8 వార్డులలో ప్రజలకు రోడ్లు,నీటి వసతి, సివరేజ్, విద్యుత్ దీపాలు లాంటి మౌలిక వసతుల కల్పన బాధ్యత బోర్డుదేనని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా కంటోన్మెంట్ లో నిర్మాణాలకు సంబంధించి బిల్డింగ్ బై లాస్, వేసవి కాలం నేపథ్యంలో నీటి సరఫరా, బోర్డ్ పరిధిలోని వాటర్ బోర్లకు కరెంట్ కనెక్షన్, సర్వీస్ఛార్జెస్, కంటోన్మెంట్ బోర్డులో రెసల్యూషన్స్ లో ఏకపక్షంగా కాకుండా ప్రజల తరపున గొంతు వినిపించడానికి ప్రజా ప్రతినిధులైన ఎంపి, ఎమ్మెల్యేలకు ఓటు హక్కు కల్పించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బోర్డులో ఉన్న సమస్యలు తీరాలంటే బోర్డును జిహెచ్ఎంసిలో విలీనం చేయడం.లేదా తక్షణమే ఎన్నికలు జరిపిస్తే బోర్డు పరిధిలో నూతనంగా ఎన్నికైన సభ్యులు వస్తే అప్పుడే ప్రజలు తమ సమస్యలు చెప్పకోవడానికి అవకాశం ఉంటుందని, నామినేటెడ్ మెంబర్ తో పాలన ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం అన్నారు.సర్వీస్ ఛార్జెస్ ఎంత బకాయి ఉందో ఖచ్చితంగా తేల్చి, బోర్డు రెసల్యూషన్ పాస్ చేయాలని డిమాండ్ చేశారు.వాటర్ బోర్ లకు కంటోన్మెంట్ బోర్డు కరెంట్ కనెక్షన్ ఇవ్వడం కుదరదు అని చెప్పడం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ అసెంబ్లీలో సాయిబాబా నగర్ లో మరుగుదొడ్ల నిర్మాణం కోసం మాట్లాడిన నేపథ్యంలో టెండర్ ఖరారయిందని సుమారు "40"లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న బోర్డు,ఆ ప్రాంత ప్రజల సమస్య త్వరలోనే తీరుతుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.బోర్డు పరిధిలోని 14 ఎకరాల ట్రెంచింగ్ ల్యాండ్ లో డాగ్ కేర్ కు,గోశాలకు 2 ఎకరాలు కేటాయించినా మిగతా 12 ఎకరాలు కబ్జాకు గురికాకుండా చూడాలని అలాగే వ్యాపార సముదాయాలు (కమర్షియల్) కార్యక్రమాలకు ఉపయోగించడం ద్వారా బోర్డు కు ఆదాయం వచ్చే మార్గాలు చూడాలని సూచించారు. అప్పుడే బోర్డు ఆదాయం పెరిగి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే మరోసారి స్పష్టం చేశారు.
బోర్డులో ఈటెల మాటలు: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్.అలాగే బోర్డు అధికారులు అనవసర ఖర్చులు తగ్గించుకుని ప్రజల మౌళిక వసతుల పై ఫోకస్ చేయాలని ఆయన కోరారు.అదిగాక ఎలివేటెడ్ కారిడార్లల్లో రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భూములు విలువ "303"కోట్లు.ఆ మూడు వందల మూడు కోట్లు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెలకొన్న మౌళిక సదుపాయాలకు ఉపయోగించి,సమస్యలకు చెక్ పెట్టోచ్చు.సివిల్ ఏరియాలో "516" బోర్లు అందుబాటులో ఉన్న వాటి విద్యుత్ బిల్లులు తడిసి మోపడు అవుతున్నట్లు అధికారులు అనడం సరికాదన్నారు.ప్రస్తుతం వేసవి కాలం కాబట్టి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రజలకు సేవలు అందించాలన్నారు.సివిల్ మెంబర్ నర్మదా: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ని చిన్న చూపు చూడడంసరికాదన్నారు.టిపిటి ట్రాన్స్ఫర్ ప్రాపర్టీ ట్యాక్స్ ద్వారా రావాల్సిన బకాయిలు అక్షరాల 90 కోట్లు.బోర్డుపై వివక్ష వద్దు.ఇక్కడి ప్రజలు తెలంగాణలో ఉన్న వివిధ జిల్లాల ప్రజలే! కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల్లో కొన్ని అమలు కాకపోవడం మహిళామనులు గమనిస్తున్న విషయం ప్రభుత్వం మర్చిపోవద్దాన్నారు నర్మదా.రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చెందుతుంది అని నామినేటెడ్ సభ్యురాలు తెలిపారు.




# అజయ్ దేవగన్ 'రైడ్ 2' ట్రైలర్ రిలీజ్

యాక్షన్, మాస్, కామెడీ జానర్‌లతో పాటు ప్రయోగాత్మక సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటులలో బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ ఒకడు. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'రైడ్ 2'. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాకు రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తుండగా.. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రైడ్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది.రితేష్ దేశ్‌ముఖ్, వాణి కపూర్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. పనోరమా స్టూడియోస్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కుమార్ మంగత్ పాఠక్, అభిషేక్ పాఠక్, క్రిషన్ కుమార్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను సమ్మర్ కానుకగా మే 01న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఈ మూవీ విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఆదాయపు పన్ను విభాగంలో సీనియర్ అధికారిగా పనిచేసే అమయ్ పట్నాయక్ (అజయ్ దేవగణ్) రాజకీయ నాయకులతో పాటు వ్యాపారవేత్తల ఇళ్లపై దాడులు చేస్తూ వారిని నిద్రలేకుండా చేస్తుంటాడు. అయితే, ఒక రాజకీయ నాయకుడి ఇంటిపై ఐటీ దాడి చేయాలని అమయ్ పట్నాయక్‌కి ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందుతాయి. ఈ సందర్భంలో దాడి కోసం ఆ ఇంటికి వెళ్లిన తర్వాత ఏం సంభవించిందనేది ఈ చిత్ర కథాంశంగా తెలుస్తోంది.

# మా చిన్న ప్రేమను మీకందిస్తున్నాం!

పదమూడేండ్ల క్రితం ఎక్స్‌లో(అప్పట్లో ట్విటర్) ప్రొఫైల్ ఓపెన్ చేశారు సమంత. కానీ ఎందుకో కొనసాగలేకపోయారు. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టీవ్‌గా ఉండే సామ్.. ఫేస్‌బుక్, ఇన్‌స్టా, యూట్యూబ్‌లలో బిజీబిజీగా ఉంటారు. ఎక్స్‌లో అకౌంట్ ఉన్నా దాన్ని పెద్దగా పట్టించుకోరు. అయితే.. తాజాగా మళ్లీ ఎక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చారు సామ్. 2023లో ఆమె 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' సంస్థ స్థాపించిన విషయం తెలిసిందే. ఇప్పుడా సంస్థపై తీసిన 'శుభం' అనే సినిమా విడుదల కానుంది. ఈ విషయాన్ని ఎక్స్‌లో తెలుపుతూ.. 'పెద్ద కలలతో.. మా చిన్న ప్రేమను మీకందిస్తున్నాం.

ఈ సినిమాను అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నా. ఇది నిజంగా నాకెంతో ప్రత్యేకం. గొప్ప ప్రారంభం కూడా' అంటూ రాసుకొచ్చారు. సామ్ ఒక్కసారిగా ఎక్స్‌లో ప్రత్యక్షమవ్వగానే ఆమె ఫాలోవర్స్ ఆనందం వెలిబుచ్చారు. 'వెల్‌కమ్ బ్యాక్ సామ్..', 'క్వీన్ ఈజ్ బ్యాక్' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఎక్స్‌లో అంత యాక్టీవ్‌గా లేకపోయినా..
సమంతకు 10.2 మిలియన్ల ఫాలోవర్స్ ఉండటం విశేషం.



## పోసానికి నోటీసులు ఇచ్చిన సూళ్లూరుపేట పోలీసులు



సినీ నటుడు పోసాని కృష్ణమురళికి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి ఈ నెల 15వ తేదీన విచారణకు హాజరు కావాలని పోలీసులు పోసానికి నోటీసులు జారీ చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం సీఐడీ కార్యాలయంలో సంతకం చేయడానికి పోసాని వచ్చిన సందర్భంలో ఈ నోటీసులు అందించారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లపై అసభ్య వ్యాఖ్యలు చేసినందుకు పోసానిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 15కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ పరిణామాల మధ్య ఆయన వివిధ జైళ్లలో రిమాండ్ ఖైదీగా కొంత కాలం గడిపారు. గత నెలలో

## భయాన్నే భయపెడతాడు



తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ నటించిన బహుభాషా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. అధిక్ రవిచంద్రన్ దర్శకుడు. ప్రతిష్ఠాత్మక మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 10న పానిండియా స్థాయిలో విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగం ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. విభిన్నమైన అవతారాల్లో నెవర్ బిఫోర్ అన్నట్టుగా ఈ ట్రైలర్‌లో అజిత్ కనిపిస్తున్నారు. కొడుకుని కాపాడుకోవడానికి భయంకరమైన తన పాత జీవితంలోకి తిరిగి వచ్చే ఓ తండ్రి పాత్రలో అజిత్ కనిపిస్తున్నారు. ట్రైలర్‌లో ఆయన పాత్ర చిత్రణ ఆసక్తిని రేకెత్తించేలా ఉంది. భయాన్నే భయపెడతాడనే డైలాగ్ హీరో క్యారెక్టర్ పవర్‌ని సూచిస్తున్నది. అధిక్ రవిచంద్రన్ మెస్మరైజింగ్ ప్రజెంటేషన్, అజిత్ మాస్ అప్పీల్, అద్భుతమైన విజువల్స్, పవర్‌ఫుల్ డైలాగ్స్, హాలీవుడ్ స్థాయి యాక్షన్ సినిమాకు హైలైట్స్‌గా నిలుస్తాయని మేకర్స్ చెబుతున్నారు. త్రిష కృష్ణన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అర్జున్ దాస్, ప్రభు, ప్రసన్న, సునీల్ కీలకపాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: అభినందన్ రామానుజం, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, సమర్పణ: గుల్షన్‌కుమార్, భూషణ్‌కుమార్, టి.సిరీస్.

## 65 ఏళ్ల హీరోతో అలాంటి పనులా..

**- ఘాటు రిప్లై ఇచ్చిన హీరోయిన్**



ఈ మధ్య సీనియర్ హీరోలకి సరైన జోడి దొరకడం లేదు. వారి వయస్సుకి సరిజోడు దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో కొన్ని సార్లు యంగ్ హీరోయిన్స్‌తో జట్టు కడుతున్నారు. అప్పుడు కొంత నెటిజన్ల ఆగ్రహానికి గురి కావలసి వస్తుంది. ఆ వయస్సులో యంగ్ భామలతో రొమాంటిక్ ఏంటని తిట్టిపోస్తున్నారు. అయితే మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తుండగా, ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు మాళవిక మోహనన్ తెలియజేస్తూ మాళవిక తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది.దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. "65 ఏళ్ల ముసలాయన.. 30 ఏళ్ల అమ్మాయితో ప్రేమాయణమా? ఈ ముసలి హీరోలు వారి వయసుకు తగిన పాత్రలు కాకుండా ఇలాంటి వాటిపై ఎందుకు ఆసక్తి చూపిస్తారో అని అర్థం వచ్చేలా కామెంట్ చేశాడు. అయితే ఈ కామెంట్‌పై మాళవిక మోహనన్ సీరియస్‌గా రెస్పాండ్ అయింది. సినిమాలో అతను నన్ను ప్రేమిస్తాడు అని నీకెవరైన చెప్పారా, నువ్వే ఏవో కథలు అల్లేసుకొని ఏది పడితే అది మాట్లాడుతున్నావ్.. నువ్వు ఏదో ఊహించుకొని అవతలి వారి నిందిస్తున్నావు అంటూ ఘాటుగానే బదులిచ్చింది మాళవిక. ఆ తర్వాత ఈ కామెంట్స్ డిలీట్ చేసినట్టు అర్థమవుతుంది. మాళవిక గతంలో కూడా నెటిజన్స్‌కి గట్టిగానే బదులిచ్చింది. తనపై ఎవరైన నెగెటివ్ కామెంట్ చేస్తే అస్సలు ఊరుకోదు. ఈ అమ్మడి కెరియర్ ఇప్పుడు మంచి జోష్‌లో ఉంది. తెలుగు, తమిళంలో వైవిధ్యమైన సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తుంది. ఇక 'హృదయపూర్వం' సినిమా విషయానికి వస్తే, దీనికి సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆంటోని పెరుంబవూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గత ఏడాది 'తంగలాన్', 'యుధ్ర' సినిమాలతో ప్రేక్షకులను అలరించిన మాళవిక మోహనన్ ప్రస్తుతం 'ద రాజా సాబ్', 'సర్దార్ 2' వంటి క్రేజీ ప్రాజెక్ట్‌లలో నటిస్తూ ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమైంది.

# వీరమల్లు ఆగమనం ఆరోజే..



పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' సినిమా మార్చి 28న విడుదల కావాలి. కానీ షూటింగ్ బ్యాలెన్స్ ఉండటంతో సినిమాను మే 9కి వాయిదా వేశారు. ఆ తేదీనైనా ఈ సినిమా వస్తుందా? అనే అనుమానం అభిమానుల్లో లేకపోలేదు. అయితే.. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం మే 9న వీరమల్లు ఆగమనం ఖాయమేనని తెలుస్తున్నది. పవన్‌కల్యాణ్ ఈ నెలాఖరు వరకూ ఈ సినిమాకు డేట్స్ ఇచ్చారు. ఈ వారంలోనే పవన్‌పై బ్యాలెన్స్ షూటింగ్ మొదలు కానుంది.పనిలోపనిగా ప్రమోషన్స్ విషయంలో కూడా దూకుడు పెంచారు. షూటింగ్, పోస్ట్‌ప్రొడక్షన్ రెండూ ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసి, మే 9న సినిమా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీడియోల్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి ఇతర పాత్రధారులు. ఈ సినిమా కొంతభాగాన్ని క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన విషయం తెలిసిందే. ప్రస్తుత దర్శకుడు జ్యోతికృష్ణ. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్, సంగీతం: ఎం.ఎం.కీరవాణి.

# మున్సిపల్ అధికారులు తాగునీటి సమస్యలు పట్టించుకోరా.

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి.**



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ అధికారులు తాగునీటి సమస్యలు పట్టించుకోవాలని, తక్షణమే నీటి కొరత లేకుండా తీర్చాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్ మంగళవారం ఒక్క ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పుడిప్పుడే ఎండలు మొదలవుతున్న సందర్భంలో వచ్చే వేసవికాలం దృష్ట్యా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు బోయినపేటలో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఖాళీ బిందెలతో మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేస్తామని ఆయన తెలిపారు.

# ఉపాధి హామీలో ఫోటో యాప్ ను తొలగించాలి

**బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మండలం మల్లె పల్లి గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనిలో ఫోటో విధానం వల్ల కార్మికులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు పని దిగిన తర్వాత ఫోటోల కోసం గంటల తరబడి మండుటెండలో కార్మికులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని అలాగే మొబైల్ ఫోనుకు సిగ్నల్ అందక ఫోటోలు తీయడంలో తీవ్ర అంతరాయం కలుగుతుందని అన్నారు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు పెట్టే కొలతల వలన కార్మికులకు కూలి గిట్టుబాటు కావడం లేదని అన్నారు పనులు ప్రారంభమైన నాటి నుండి బిల్లులు ఇవ్వలేదని అన్నారు ఆత్మీయ భరోసా కింద లబ్ధిదారులకు ఆర్థిక సాయం ఇవ్వలేదని విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఫోటో యాప్ ను తొలగించి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించి ఆత్మీయ భరోసా సహాయం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉపాధి కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**తార్నాక (ప్రశ్న న్యూస్)** తార్నాక నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈ- కిడ్జ్ విద్యార్థులు కేజీ క్లాసులు పూర్తి చేసుకొని ప్రాథమిక తరగతులలో అడుగు పెడుతున్న విద్యార్థులకు ఈ చాంప్స్ విద్యార్థులు వారి యొక్క ప్రాథమిక తరగతులు పూర్తి చేసుకొని ఉన్నత పాఠశాలలో అడుగుపెడుతున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను ప్రధానం చేసారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల జి.ఏం గోపాల్ రెడ్డి, ఏజిఏం బాల పరమేశ్వరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎన్నో ఉన్నత చదువులను చదువుకొని గొప్ప స్థాయిలలో నిలిచి అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్, ఈ-చాంప్స్ ఆర్%డ%డి హెడ్ మహేశ్వరి, ఈ-కిడ్జ్ ఆర్%డ%డి హెడ్ మీనా, ఈ-చాంప్స్ కో-ఆర్డినేటర్ లక్ష్మీ భవాని, ఈ కిడ్జ్ కో- ఆర్డినేటర్ నూర్, ఈ-చాంప్స్ వీపి సరిత, ఈ -కిడ్జ్ వీపి షాహీన్, మహేందర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# వాట్సాప్ గ్రూపుల్లోకి పోలీసులు.?

- గ్రామాల నుంచి నగరాల్లోని వార్డుల దాకా
- ప్రజలు ఏమనుకుంటున్నారో తెలియాలి
- ప్రభుత్వం ఆదేశం.. రంగంలోకి ఇంటెలిజెన్స్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 'మన ప్రభుత్వం గురించి.. పనితనం గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు.? మనకు వ్యతిరేకంగా ఎవరెవరు పోస్టులు పెడుతున్నారు.? వాళ్లను కట్టడి చేయడం ఎలా.? గ్రామాల్లో మన పార్టీ పరిస్థితి ఎలా ఉంది.? తక్షణమే తెలుసుకోండి. అని సీఎం రేవంత్‌రెడ్డి సహా ప్రభుత్వ పెద్దలు అలా ఆదేశించారో లేదో.. నిఘా వ్యవస్థ ఇలా రంగంలోకి దూకినట్టు తెలిసింది. 'బుజ్జగిస్తారో.. భయపెడతారో.. ఎలా దారిలోకి తెచ్చుకుంటారో తెలియదు. గ్రామాల నుంచి, మండలం, జిల్లా స్థాయి వరకు వాట్సాప్ గ్రూపుల్లో మన సిబ్బంది ఉండాలె. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నదో ఎప్పటికప్పుడు సమాచారం అందించాలె. మీ కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుంది' అంటూ కిందిస్థాయి హోంగార్డు, కానిస్టేబుళ్ల వరకూ ఉన్నతాధికారుల నుంచి స్పష్టమై న ఆదేశాలు వచ్చినట్టు తెలిసింది. ఇప్పటికే స్టేషన్ల పరిధిలోని గ్రామాలపై కానిస్టేబుళ్లు, హోంగార్డులు వాట్సాప్ గ్రూపుల వేటలో నిమగ్నమైనట్టు తెలిసింది.

**'అన్నా.. మీ గ్రూప్‌లలో యాడ్ చేయండి..**

గ్రామాల నుంచి ఎవరైనా పోలీస్‌స్టేషన్‌కు వస్తే.. 'మీ గ్రామంలో ఎన్ని వాట్సా ప్ గ్రూపులు ఉండొచ్చు. పార్టీల గ్రూపు లు, ఊరి అభివృద్ధి గ్రూపులు, కులాల వారీగా, మతాల వారీగా, యూత్ గ్రూప్ లు, ఇంటిపేర్లతో ఉన్న గ్రూపులు, దావత్‌ల గ్రూపులు ఎన్ని ఉన్నాయి.? వాటి అడ్మిన్‌లు ఎవరు.? కొంచెం వివరాలు చెప్పండన్నా వాటిల్లో మమ్మల్ని కూడా యాడ్ చేయండి' అంటూ పోలీసులు బతిమాలుకుంటున్నట్టు తెలిసింది. గ్రా మాలు, పట్టణస్థాయి, రాష్ట్రస్థాయి గ్రూపు ల్లో ఏమేం జరుగుతున్నదో తెలుసుకునే బాధ్యతను ఆయా స్టేషన్ల పరిధిలోని కానిస్టేబుళ్లు, ఇంటెలిజెన్స్ సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది భుజాన వేసుకున్నారు. వాట్సాప్ గ్రూపుల్లో త్వరగా చేరడానికి మండలస్థాయి, గ్రామస్థాయిలోని కాంగ్రెస్ నాయకుల సహకారం తీసుకోవాలని పరోక్షంగా ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది.

**టార్గెట్ 3 లక్షల గ్రూపులు.?**

తెలంగాణలో 12,848 గ్రామాలు ఉండగా.. వాటికి ఆవాస గ్రామాలు కలిపి 13వేల పైచిలుకు ఉన్నాయి. వీటిల్లో ఒక్కో గ్రామంలో కనీసం విలేజ్ గ్రూపు-1, కులాల వారీగా-8, పార్టీల గ్రూపులు -4, మతాల వారీగా - 2, ఇంటిపేరిట- 5-10, దావత్‌లు, ఎంటర్‌టైన్‌మెంట్-2-5 వరకు మొత్తంగా 20 వాట్సాప్ గ్రూప్‌లున్నాయి. ఇక నగరాలు, మండలాలు, జిల్లా కేంద్రాల్లోని వార్డుల వారీగా గ్రూపులు, నిరుద్యోగుల గ్రూపులు,



విద్యా సమాచారం గ్రూపులు, జర్నలిస్టుల గ్రూపులు, దినపత్రికల గ్రూపులు, ఆఖరికి డ్రంక్ అండ్ డ్రైవ్ గ్రూపులు మొత్తం కలిపితే.. సుమారు 5.50 లక్షల పైగానే ఉంటాయని పోలీసుశాఖ అంచనాకు వచ్చినట్టు సమాచారం.

వీటిల్లో కనీసం 3 లక్షల గ్రూపుల్లోని సమాచారం హెడ్ ఆఫీసుకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే ఇందుకు ప్రత్యేకంగా ఒక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ పెద్దలు నిర్దేశించినట్టు తెలిసింది.

# ప్రతి వసతి గృహంలో సీసీ కెమెరాలు ఉండాలి

- షీ కంప్లైంట్ బాక్సులను నిర్వహించాలి
- విద్యార్థుల బాగోగుల బాధ్యత హెచ్.డబ్ల్యు.ఓలదే
- నాణ్యమైన పౌష్టికాహారం, విద్యాప్రమాణాలు అందించాలి
- అనీమియా సమస్యలు ఉత్పన్నం కారాదు
- హెచ్.డబ్ల్యు.ఓలను ఆదేశించిన కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పార్వతీపురం( ప్రశ్న న్యూస్)** జిల్లాలోని ప్రతి వసతి గృహంలో నెల రోజుల్లోగా సీసీ కెమెరాలను ఏర్పాటుచేయాలని, తద్వారా విద్యార్థుల నడవడికలను గమనించాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ వసతి గృహ సంక్షేమాధికారులను ఆదేశించారు. వసతి గృహంలో చదివే విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యమని, ఆ దిశగా విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పాలని కలెక్టర్ వివరించారు. సీసీ కెమెరాల్లో రికార్డు అయిన ఫుటేజీలను ప్రతి నెలా బ్యాకప్ చేయాలని, సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. వసతి గృహంలో చేరిన నాటి నుంచి విద్యాభ్యాసం ముగిసి బయటకు వెళ్లే వరకు విద్యార్థుల బాగోగులను చూడాల్సిన బాధ్యత సంబంధిత హెచ్ డబ్ల్యు.ఓలదేనని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఇతర జిల్లాలతో పోలిస్తే ఇక్కడి విద్యార్థులు ఆరోగ్యపరంగా బాగా ఉన్నప్పటికీ, గతేడాది వివిధ కారణాలతో విద్యార్థుల మరణాలు సంభవించాయన్నారు. అటువంటివి ఇకనుంచి పునరావృతం కారాదని, విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అయినప్పటికీ ఏదైనా ప్రమాదం జరిగితే హెచ్.డబ్ల్యు. ఓలే పూర్తి బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఇతర సంక్షేమ జిల్లా అధికారులు, వసతి గృహాల సంక్షేమాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశావహ జిల్లాగా పార్వతీపురం ఎంపిక కాబడిందని, కావున ఇక్కడ వసతి గృహాల్లో చదివే విద్యార్థుల ఆరోగ్య ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండాలని సూచించారు. కుటుంబం లోని పిల్లల మాదిరిగా వసతి గృహ విద్యార్థులను ఆదరించాలని హితవు పలికారు.

వసతి గృహాల్లో విద్యార్థులు చేరిన నాటి నుంచి ఆ విద్యార్థికి ప్రతి నెలా వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య వివరాలను నమోదుచేస్తూ రికార్డును నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పరీక్షలు జరిపే వైద్యులు, సిబ్బందితో




తత్సంబంధాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. వార్డెన్లు మనసు పెడితే వసతి గృహాలు అందంగా, మంచిగా రూపుదిద్దుకుంటుందని, ఆ దిశగా సంక్షేమాధికారులు చొరవ చూపాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఎండి. గయాజుద్దీన్, దివ్యాంగుల సంక్షేమ శాఖాధికారి కె. కవిత, గిరిజన సంక్షేమ శాఖాధికారి ఆర్. కృష్ణవేణి, ఉమ్మడి జిల్లాల ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖాధికారి ఇ.అప్పన్న, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయ అధికారి ఆర్. తేజేశ్వరరావు, ఎస్సీ,ఎస్టీ, బీసీ ఇతర సంక్షేమ వసతి గృహాల సంక్షేమాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కీసర పంపింగ్ స్కీం వద్ద జరుగుతున్న పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**నందిగామ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం కీసర పంపింగ్ స్కీం వద్ద జరుగుతున్న పనులను నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ పంపింగ్ స్కీం వద్ద పనులు వేగవంతంగా జరుగుతున్నాయని నందిగామ పట్టణ ప్రజలకు సకాలంలో మంచినీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ ఫణి శ్రీనివాస్ , రంగారావు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామస్థాయి కమిటీల ద్వారా జీడి పిక్కలు కొనుగోలు

**ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ**



**పార్వతీపురం( ప్రశ్న న్యూస్)** గ్రామస్థాయి కమిటీల ద్వారా జీడి పిక్కలను కొనుగోలు చేయాలని పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో జీడి పిక్కలు కొనుగోళ్లపై సమీక్షా సమావేశాన్ని పీఓ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడి పిక్కలను కొనుగోళ్లకు సంబంధించి ఎనిమిది మండలాల్లో 20 గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటుచేసి, వాటి ద్వారా కొనుగోళ్లను చేపట్టాలని తెలిపారు. ఇందుకు సంబంధించి ఈ నెల 9వ తేదీన సిబ్బందికి జీడి కొనుగోళ్ల యాప్ గురించి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే ఈ నెల 10, 11వ తేదీల్లో రస్తాకుంటుబాయిలో 8 మండలాల విలేజ్ లెవెల్ కమిటీ సభ్యులకు కృషి విజ్ఞాన కేంద్రం శిక్షణ ఇస్తారని అన్నారు. జీడి పిక్కలను కొనుగోలు చేసే సమయంలో నాణ్యమైన జీడిని మాత్రమే కొనుగోలు చేయాలని పిఓ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ సుధారాణి, వెలుగు ఏపీడి వై. సత్యం నాయుడు,ఐటీడీఏ ఏపీఓ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పూతలపట్టు లో కలెక్టర్, ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**ఎన్ఆర్ఈజీఎస్ వర్కులను. రహదారు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే మురళీమోహన్, జిల్లా కలెక్టర్.**



**పూతలపట్టు( ప్రశ్న న్యూస్)** నియోజకవర్గం మండల కేంద్రంలోని చెరువు కట్టపై జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్. స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. చెరువు కట్టపై జరుగుతున్న పనులను . చెరువులో ప్రజల సౌకర్యార్థం బోట్ సౌకర్యం ఏర్పాటు చేయనున్నారు. పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడినప్పటి నుండి ఎంతవరకు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఏ ఎమ్మెల్యే చేపట్టలేదు మొదటిసారిగా ఎమ్మెల్యే మురళీమోహన్ పనులు చేపట్టారు కట్ట పనులు పూర్తయితే ప్రజలు వాకింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నది. అలాగే పల్లె వీధిలోని డ్రైనేజీ సమస్యను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పూతలపట్టు వారపు సంత పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్ల వద్ద ఆక్రమణ గురైన స్థలాన్నిస్వచ్ఛందంగా మీరే తొలగిస్తే డ్రైనేజీ వేస్తామని తెలిపారు. పూతలపట్టు మండల కేంద్రం 25 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదు ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.రంగంపేట క్రాస్ లోని సిరికల్చర్ ఆఫీస్ వద్దనున్న నాలుగు ఎకరాల స్థలాన్ని పరిశీలించారు ఈ స్థలం స్పోర్ట్స్ గ్రౌండ్ గురించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వేసవిలో త్రాగునీరు అందుబాటులో ఉన్నదా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని కలెక్టర్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆశ యూనియన్ నూతన జిల్లా అధ్యక్షులుగా శ్యామల



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ఆశ యూనియన్ జిల్లా 13 వ మహాసభ సోమవారం జరిపి ఆశ యూనియన్ నూతన జిల్లా కమిటీ సభ్యుల ను ఎన్నుకోవడం జరిగింది.ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా శ్యామల,ఉపాధ్యక్షులుగా పుష్ప,కార్యదర్శిగా సావిత్రి,కోశాధికారిగా స్వప్న ను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నుకున్నందుకు వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని నూతన జిల్లా అధ్యక్షురాలు శ్యామల తెలిపారు మరియు ఈ కార్యక్రమంలో నూతన సభ్యురాలు మరియు కమిటి సభ్యులుగా దుర్గ, రాణి, పద్మ, దేవమ్మ, మాధవి, మంజుల ,దుర్గ భవాని, సుజాత, ఎం. పద్మ, గీత, భాగ్యమ్మ లను ఎన్నుకోవడం జరిగింది. రాబోయే కాలంలో ఆశ సమస్యల పై పోరాటాలు నిర్వహిస్తామని కమిటి అభిప్రాయపడింది. అదే విధంగా ఈనెల 10వ తేదీన జిల్లా కేంద్రంలోని ఎం సి హెచ్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించాలనీ మహాసభలో తీర్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మరియు తదితరులు పాల్గొన్నారు .

# కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపుకు రంగం సిద్ధం

## ప్రభుత్వ నిర్ణయంతో భగ్గుమన్న ఉద్యోగ సంఘాలు

- మరో వివాధానికి తెరలేపిన సర్కర్ - గత 20 సంవత్సరాల మా సేవలను గుర్తించండి
- సర్కార్ నిర్ణయంతో 3 లక్షల మంది సిబ్బంది బతుకులు రోడ్డు పాలు
- ఖాళీల బర్తీ చేయుటకు మాపొట్ట కొట్టాలా
- కొత్తగా నియామకాలు పొందిన సిబ్బందిని తమతో పోల్చడం ఏంటని ఆవేదన
- సచివాలయంలో వివిధ శాఖల్లోని సెక్షన్లలో డిఈఓల పాత్ర ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.
- కొత్త వారు ఏ క్యాడర్లో నియమకం పొందారో వారి జాబ్ చార్ట్, కాంట్రాక్ట్ సిబ్బంది బాధ్యతలతో పోల్చడం సరికాదు.
- కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది తొలగింపు నిర్ణయంపై పునః సమిక్షించాలి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ సర్కార్ మరో సంచలన నిర్ణయంతో వివాధానికి తెర లేపింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిద ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపుకు రంగం సిద్దం చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ నుండి వివిద శాఖలకు ఉత్తర్వులు అందినట్లు సమాచారం. దీంతో అప్రమత్తమైన ఉద్యోగ సంఘాలు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బట్టి విక్రమార్కను కలిసి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపుకు వ్యతిరేకంగా వినతి పత్రాన్ని సమర్పించారు. దీంతో ప్రభుత్వం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంపై పీఆర్సీ కమిటీ చైర్మెన్ శివశంకర్ ఆద్వర్యంలో ప్రభుత్వం త్రిసభ్య కమిటీ వేసి 30 రోజుల్లో ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. కమిటీ మార్గదర్శకాలలో కాంట్రక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది కచ్చితమైన లెక్కలు, నియామకాలు, పనితీరు,అర్థిక దుర్వినియోగం, సిబ్బంది తీసివేస్తే వచ్చే సమస్యలు, న్యాయపరమైన చిక్కులపై సమీక్షించనున్నట్లు సమాచారం. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిధులు సమకూర్చుకోవడం కోసం ప్రపంచ బ్యాంక్ తో చేసుకున్న బప్పందం ప్రకారం ఉద్యోగ నియామకాలకు మంగళం పాడి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సేవలకు శ్రీకారం చుట్టడంతో ప్రారంబమైన ఈ వ్యవస్థ గత 20 ఏండ్లుగా ప్రభుత్వ శాఖల్లో అధికారులతో మమోకమై తిరుగులేని శక్తిగా బలపడింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 2.5 నుండి 3 లక్షల మంది కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హమీగా రెండు లక్షల ఉద్యోగాలు బర్తీ చేస్తామనే హమీ మేరకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడదల చేయడంతో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పై పనిచేస్తున్న సిబ్బందిని తొలగించడం హేయమైన చర్యగా పలు ఉద్యోగ సంఘాలు బగ్గుమంటున్నాయి. గత 25 సంవత్సరాలుగా చాలిచాలని జీతాలతో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తు ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధిగా పనిచేస్తు ప్రభుత్వ పథకాలను సరైన విధంగా అర్హులకు అందే విధంగా తమ సర్వశక్తులు దారపోసి పనిచేస్తే ఇప్పుడు ప్రభుత్వ తమపై నిర్ధాక్షిణ్యంగా ఉద్యోగాల నుండి తొలగించేందుకు రంగం సిద్దం చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేసారు. ఉద్యోగ ఖాళీల బర్తీ పేరుతో ఇంతకాలం తాము చేసిన సేవలను విస్మరించి ఏకపక్షంగా ఉద్యోగాల నుండి తొలగించాలనే నిర్ణయం ఏ మేరకు సమంజసమో పాలకులు గ్రహించాలని, ఇక తమ గోడు వెళ్ళబోసుకునేందుకు అధికారుల వద్దకు వెళ్లగా వారి నుండి సరైన స్పందన లేక పోగా తమ సేవలను కించ పరిచే విధంగా వారు కొత్తగా నియామకాలు పొందిన వారితో పని చేయించుకోవాలని శాఖాధిపతులకు సూచిండం ఎంత వరకు సమంజసమో పునః సమిక్షించుకోవాలని కోరారు. కొత్తగా వచ్చిన సిబ్బంది ఏ క్యాడర్ లో నియామక పోందారో వారి బాధ్యతలేవో వారు చేయాల్సిన భాద్యతలను, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది బాధ్యతలతో ముడిపెట్టి తమను తొలగించేందుకు సిద్దమైన పాలకులు తమ నిర్ణయాన్ని పునః సమీక్షిచాలని కోరారు. సచివాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందిలో డేటా ఎంట్రీ ఆపరేటర్లే ఆధికంగా ఉన్నారు. సెక్షన్లలో పైళ్ళ పుటప్ చేయడం నుండి అన్ని పనులలో వీరి పాత్ర ప్రాధాణ్యతను సంతరించుకుంది. మరి వీరిని తొలగించాలనే ప్రభుత్వ నిర్ణయం దేనికి దారి తీస్తుందో ఆలోచించాల్సి ఉంది. ఏది ఏమైనా దాదాపు మూడు లక్షల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వ పునఃసమిక్షిచాలని ఉద్యోగ సంఘాలు కోరుచున్నారు.

# సర్వ రోగాలకు మూలం కోనోకార్పస్ చెట్టు

- ప్రజల ప్రాణాలకు ముప్పని తెలిసి పెంచడం ఎందుకు
- ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా.?
- ఈ విషపు మొక్కలు పెంపడం వెనుక ఎవరికి ప్రయోజనం
- ఫారెస్ట్ డిపార్ట్మెంట్, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ఎందుకు తొలగించడం లేదు
- ప్రాణాలకు ముప్పని తెలిసి పెంచడం ఎంతవరకు సమంజసం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చెట్లు ప్రగతికి మెట్లు అని చదువుకున్నాము. చెట్లు ఆక్సిజన్ ప్రసాదించే ప్రాణదాతలు అని కొనియాడుచున్నారు. కానీ కొన్ని చెట్టు మానవుల మనుగడనే ప్రశ్నార్థకం చేసే విధంగా ఉంది. కోనోకార్పస్ అనే వృక్షాలు మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, కనీసం ఈ చెట్లపై పక్షులు కూడా వాలవంటే ఈ చెట్లు ఎంత ఎంత ప్రమాధకరమో తెలుస్తుంది. కోనోకార్పస్ వృక్షాలు పర్యావరణానికి తీవ్ర హాని కల్గిస్తాయని, కోనోకార్పస్ చెట్లు పర్యావరనానికి చేసే చేటును చూసి వీటిపై పరిశోధన చేసిన శాస్త్రవేత్తలు నిర్ధాంతపోయారు. వీటిని పెంచితే తీవ్ర అనర్థాలకు గురికావసి వస్తుందని హెచ్చరిస్తున్నారు ప్రపంచంలో పలు దేశాలు ఇప్పటికే ఈ వృక్షాలను పెంచడాన్ని నిషేధించాయి. అయితే, పర్యవరణ పరిరక్షణ పేరుతో రెండు తెలుగు రాష్ట్రలలో ఈ చెట్లను విరివిగా పెంచుతున్నారు. గత పది సంవత్సరాలలో గ్రీన్ చాలెంజ్ పేరున నాటిన 200 కోట్ల మొక్కల్లో అధిక శాతం కోనోకార్పస్ మొక్కలే ఉండడం గమనార్హం. ప్రధానంగా రోడ్లకు ఇరువైపుల అందంగా ఉండాలనే ఉద్దేశంతో డివైడర్లు, ఫుట్ పాత్ లపై ఈ చెట్లను నాటారు. ఏ ప్రభుత్వ ఆఫీసుకి వెళ్లినా, ఏ గవర్నంట్ ఆసుపత్రికి వెళ్లినా ఈ చెట్ల పొదలే దర్శనమిస్తున్నాయి. మనుషులకు హాని చేస్తూ, భూగర్భ జలాలకు ముప్పు కలిగించే ఈ చెట్ల పెంపకంపై ప్రభుత్వానికి ఎన్నో పిర్యాదులు వస్తున్నను ప్రభుత్వంలో చలనం లేదు. ఇటీవల అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ కోనోకార్పస్ చెట్లపై స్పందిస్తు వెంటనే తొలగించాలని ప్రభుత్వానికి సూచనలను జారీ చేసినను అతి గతి లేదు

### కోనోకార్పస్ చెట్టు చేసే చేటు

- కోనోకార్పస్ చెట్లు ఆక్సిజన్ పీల్చుకొని కార్బండయాక్సైడ్ ను విడుదల చేస్తాయి
- పక్షులు వాలని ప్రాణాంతక చెట్టు
- కోనోకార్పస్ చెట్ల వల్ల వచ్చే గాలితో చర్మ, శ్వాసకోశ వ్యాధులు వస్తాయంటున్న వైద్యులు
- పర్యావరణ పరిరక్షణకు విఘాతమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.
- రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల వెంబడి, పార్కులు, ప్రభుత్వ ఆఫీసుల ఆవరణలో విచ్చలవిడిగా పెంపకం
- కోనోకార్పస్ చెట్లను నిషేధించిన పలు ప్రపంచ దేశాలు
- కోనో కార్పస్ చెట్ల పెంపకంపై ప్రపంచం ఆందోళన
- దశలవారీగా కోనోకార్పస్ చెట్లను తొలగించాలని ప్రభుత్వం ఆదేశం

కోనోకార్పస్ మొక్క ఏపుగా పెరుగుతుంది. కోన్ఆకారంలో పెరుగుతుంది. ఇది సౌత్ అమెరికాకు సంబంధించిన మొక్క ఎడారి ప్రాంతాల్లో ఇసుక తుపానును ఎదుర్కొనేందుకు అడ్డుగా ఉంటుందని, అలాగే వాతావరణంలో వేడిని తగ్గిస్తుందని, అలాగే పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఈ కోనోకార్పస్ మొక్కలను మన దేశంతో పాటు అనేక దేశాల్లో నర్సరీలలో పెంచారు. అనేక ప్రభుత్వ ఆఫీసుల ఆవరణలో ఈ మొక్కలు పెంచారు. అయితే, ఇది అత్యంత ప్రమాదకారమైన మొక్క అని తేలడంతో ఇప్పుడు దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. సంవత్సరానికి రెండు సార్లు పరాన్న సంపర్కం చెందడంతో విడుదలయ్యే పుప్పొడి రేణువులు మానవులకు శ్వాసకోశ సంబంద వ్యాదులను కలిగిస్తాయి .ఇప్పటికే అనేక దేశాలు ఈ చెట్ల పెంపకాన్ని పూర్తిగా నిషేదించాయి. ఇప్పుడు మన దేశంలోని పలు రాష్ట్లలలో రాష్ట్రాలలో ఈ చెట్లను నిషేధించి పూర్తిస్తాయిలో తొలగించాల్సిన పరిస్థితి ఉంది. ఈ చెట్ల కారణంగా పర్యావరణం దెబ్బతినడంతో మనుషులు వ్యాధుల బారిన పడే ప్రమాధం పొంచిఉంది కోనో కార్పస్ చెట్ల వల్ల పర్యావరణం సమతుల్యత దెబ్బ తింటుందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మొక్కలు అటవీ ప్రాంతాల్లో పెరిగితే గడ్డి జాతి మొక్కలు పెరగవని, తద్వారా వన్య ప్రాణులకు ఆహారం దొరకదని చెబుతున్నారు. కోనోకార్పస్ చెట్ల వల్ల మనుషులకు హాని కలుగుతుందని ఎందరో శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. అలాగే చర్మ, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వస్తాయని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. జీవ కోటికి ప్రాణహాని తలపెట్టే కోనోకార్పస్ చెట్లను దశలవారిగా తొలగించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిసరాలలో ఏపుగా పెరిగిన కోనోకార్పస్ చెట్లను తొలగించి రోగుల ఆరోగ్యన్ని పరిరక్షించాలని కోరుచున్నారు. ఇక ప్రభుత్వం అప్రమత్తమై ప్రమాధకర చెట్లను తొలగించాలని పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి

- సీతాఫలమండి లో జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యంగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల పరిస్థితి నేడు ఆగమ్యగోచరంగా మారిందని, తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమం కు ఫోటో, వీడియో,ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయం చేయాలని కోరారు. ఏప్రిల్ 13వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, టి యు జేఏసీ సెక్రెటరీ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, చర్చల చంద్రన్న ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు బ్రహ్మం, చికోటి శ్రీనివాస్, భాస్కర్, సాక్షి శ్రీనివాస్, మహేందర్, మున్నూరు చందు,కల్పన కే రాజేంద్రప్రసాద్, యశ్వంత్ (నాని) మద్దెర్ల కిరణ్, గిరి గౌడ్, మాణిక్యం, శ్యామ్, శ్రీనివాస్ గౌడ్ ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షులు వేదిక డోలక్ యాదగిరి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



# అస్వస్థతకు గురైన కేంద్ర మాజీ మంత్రి చిదంబరం

- గుజరాత్లోని ఆసుపత్రికి తరలింపు
- విపరీతమైన వేడి కారణంగా డీహైడ్రేషన్కు గురయ్యారని వెల్లడి
- ప్రస్తుతం తాను క్షేమంగా ఉన్నానంటూ చిదంబరం ట్వీట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం గుజరాత్లోని సబర్మతి ఆశ్రమంలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో కార్యకర్తలు వెంటనే ఆయనను స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు.చిదంబరం అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరిన విషయం సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలిసింది. దీంతో మంగళవారం రాత్రి చిదంబరం ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ తన అనారోగ్యంపై వివరణ ఇచ్చారు. అధిక వేడి కారణంగా డీహైడ్రేషన్కు గురయ్యానని పేర్కొన్నారు. అన్ని పరీక్షలు సాధారణంగా ఉన్నాయని, ప్రస్తుతం తాను క్షేమంగా ఉన్నానని పేర్కొన్నారు. మరోవైపు ఆయన కుమారుడు కార్తి చిదంబరం మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి ఆరోగ్య పరిస్థితిపై స్పందించారు. తీవ్రమైన వేడి, డీహైడ్రేషన్ కారణంగానే ఆయన అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. హృదయ, న్యూరో వైద్య నిపుణులతో సహా అత్యవసర వైద్య బృందం ఆయనను పరీక్షించిందని, అన్ని వైద్య పరీక్షలు సాధారణంగానే ఉన్నాయని తెలిపారు.

# 273 రకాల విదేశీ లిక్కర్ బ్రాండ్లు సహా 604 కొత్త బ్రాండ్లకు దరఖాస్తులు: తెలంగాణ ఆబ్కారీ శాఖ

- 331 రకాల స్వదేశీ లిక్కర్ బ్రాండ్లకూ దరఖాస్తులు వచ్చాయని వెల్లడి
- 604 బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చాయని వెల్లడి
- 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసినట్లు తెలిపిన ఆబ్కారీ శాఖ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో 331 స్వదేశీ, 273 విదేశీ మద్యం బ్రాండ్ల కోసం దరఖాస్తులు వచ్చినట్లు తెలంగాణ ఆబ్కారీ శాఖ తెలియజేసింది. రాష్ట్రంలో మద్యం సరఫరా చేయడానికి మొత్తం 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించింది. 47 కొత్త కంపెనీల నుంచి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లకు, అలాగే 45 పాత కంపెనీల నుంచి 218 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు అందాయని పేర్కొంది. తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయని ఆ శాఖ తెలిపింది.మద్యం బ్రాండ్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఫిబ్రవరి 23వ తేదీన నోటిఫికేషన్ జారీ చేసినట్లు టీజీబీసీఎల్ తెలిపింది. దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 2వ తేదీ వరకు అవకాశం ఇచ్చినట్లు వెల్లడించింది. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం కొత్త బ్రాండ్లకు ప్రభుత్వ ఆమోదముద్ర పడిన తర్వాత అనుమతి ఇస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి. హరికిరణ్ వివరించారు.









Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588